జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 85 | మంగళవారం 19 ఆగస్టు - 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from : Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## ప్రధాని మోదీతో శుభాంశు శుక్లా భేటీ



న్యూఢిల్లీ:(సందేశం టైమ్స్): అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని స్వదేశానికి చేరుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన నివాసంలో సోమవారంనాడు కలుసుకున్నారు. ఇస్రో అస్ట్రోనాట్ జాకెట్ ధరించి వచ్చిన శుభాంశును మోదీ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రోదసి ప్రయాణ విశేషాలను ప్రధానితో ఆయన పంచుకున్నారు. యాత్ర విజయవంతం కావడంపై ప్రధాని శుభాంశును అభినందించారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుభాంశు తన బృందంతో జూన్ 25 నుంచి జూలై 15 వరకూ ఐఎస్ఎస్ యాత్ర జరిపారు. ఐఎస్ఎస్‌కు పర్యటించిన తొలి భారతీయ వ్యోమగామిగా ఆయన గుర్తింపు పొందారు. 18 రోజుల మిషన్ పూర్తి చేసుకుని జూలై 15న ఆయన తిరిగి భూమిపై కాలుపెట్టారు. ఆదివారంనాడు ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ వద్ద ఆయనకు ఘన స్వాగతం లభించింది. శుభాంశు కుటుంబ సభ్యులతో పాటు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఇస్రో చైర్మన్ వి.నారాయణ, పెద్ద సంఖ్యలో ప్రజలు సాదర స్వాగతం పలికారు.

## 42శాతం కి కేసీఆర్ చట్టమే శాపం

మొత్తం 50% మించకుండా చట్టంతో బిగించారు

మతం ముసుగులో రిజర్వేషన్లకు బీజేపీ మోకాలడ్డు

'ఓట్ల చోరీ'పై యుద్ధానికి బీసీల మద్దతు కావాలి: సీఎం

సర్వాయి పాపన్న విగ్రహానికి రేవంత్ శంకుస్థాపన

టీ–ఫైబర్‌పై సమగ్ర నివేదిక ఇవ్వండి: ముఖ్యమంత్రి



హైదరాబాద్, ఆగస్టు 18(సందేశం టైమ్స్): తమ ప్రభుత్వం బీసీలకు కల్పించాలనుకుంటున్న 42 శాతం రిజర్వేషన్లకు గతంలో కేసీఆర్ చేసిన చట్టమే శాపంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా పకడ్బందీగా చట్టం చేశారని మండి పడ్డారు. మరోపక్క మతం ముసుగులో బీజేపీ నేతలు, బీసీల రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు చట్టంలోనే లేవని, ఎందుకు అబద్ధాలతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ప్రశ్నించారు. దూదేకుల, నూర్ బాషా, బార్బర్, దోబీ వృత్తి చేసే ముస్లింలకు 56 ఏళ్లుగా బీసీ రిజర్వేషన్లు అమలవుతున్నాయని గుర్తు చేశారు. మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లో బీసీలలో ఉన్న ముస్లింలను రిజర్వేషన్ల నుంచి తొలగించగలరా? అని నిలదీశారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ 375వ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. టాంక్‌బండ్ సమీపంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసి, రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. "గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలా శాసనమే. గతంలో తెలంగాణ ఇస్తామని చెప్పారు మాట నిలబెట్టుకున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రాహుల్‌గాంధీ మాట ఇచ్చారు. ఆయన సూచనల మేరకే కులగణన సర్వే చే శాం. అందులో తప్పులుంటే చూపాలని సవాల్ విసిరాం. తప్పులు చూపితే క్షమాపణ చెబుతామన్నాం.

## పాపన్న తరహాలో రాహుల్ గాంధీ పోరాటం



(సందేశం టైమ్స్): సామాజిక న్యాయం కోసం ఆనాడు సర్వాయి పాపన్న ఉద్యమించినట్లు ఈనాడు బీసీలందరినీ కలుపుకుని రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాజ్యాంగానికి లోబడి రిజర్వేషన్లు సాధించుకోవడానికి కృషి చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రవీంద్ర భారతిలో సోమవారం జరిగిన సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. విద్యను అందిస్తే భవిష్యత్తు తరాలను నిర్మించినట్లేనని అన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో, పీసీసీ చీఫ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషాన్నిచ్చిందని తెలిపారు. నిత్యం బహుజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం పాటు పడుతున్న సీఎం రేవంత్.. రెడ్డి మాత్రమే కాదని, గౌడ్ కూడా అని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. సాహసం, ధైర్యానికి ప్రతీక సర్వాయి పాపన్న అని కొనియాడారు.

## భట్టి, ఉత్తమ్‌లపై కేసు కొట్టివేత

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై నమోదైన ఓ ...




హైదరాబాద్, ఆగస్టు 18(సందేశం టైమ్స్): ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై నమోదైన ఓ క్రిమినల్ కేసును హైకోర్టు సోమవారం కొట్టివేసింది. కేంద్రం తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకోవాలని, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండు చేస్తూ 2021లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్‌భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. దీనిపై సైదాబాద్ పోలీసస్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ వారు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కే లక్ష్మణ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినట్లుగానీ, ర్యాలీలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నట్లుగానీ, శాంతిభద్రతలకు విఘాతం కలిగినట్లు గానీ ఆధారాలు లేవని పేర్కొంటూ కేసును కొట్టివేసింది.

## త్వరలోనే రెండో విడత పనుల జాతర

హైదరాబాద్, ఆగస్టు 18(సందేశం టైమ్స్) : గ్రామాల్లో కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు అభివృద్ధి చర్యల్లో భాగంగా త్వరలోనే రెండో విడత 'పనుల జాతర' కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది చేపట్టిన పనుల జాతరలో ఉపాధి హామీ ద్వారా కూలీలకు మొత్తం 12.23 కోట్ల పనిదినాలు కల్పించామని, అభివృద్ధి పనుల కోసం రూ.4529.07 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. అందులో కూలీల వేతనాలకు రూ.2,614.3 కోట్లు, సామగ్రికి రూ.1,685.52 కోట్లు, నిర్వహణకు రూ.229.25 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ దఫా పనుల జాతరలో ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా మహిళలకు ఉపాధి కల్పన, జలనిధి కింద నీటి సంరక్షణ పనులతో పాటు, వ్యవసాయ పోలాలకు బాటల నిర్మాణం, ఫలవనాల పెంపకం చేపడతామన్నారు.

## స్థానిక భాషల్లో.. సైబర్ మోసాలపై అవగాహన కల్పించండి



అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 18(సందేశం టైమ్స్): ఆన్‌లైన్, సైబర్ మోసాలపై ప్రత్యేక దృష్టి సారించాలని.. స్థానిక భాషల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఢిల్లీలోని తన కార్యాలయంలో సైబర్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ డివిజన్ (సీఐఎస్) కార్యకలా పాలను కేంద్ర మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్(ఐ4 సీ) ప్రాధాన్యాన్ని అధికారులకు వివరించారు. సైబర్ నేరాలపై పోరాటంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య ప్రధాన సమన్వయ కేంద్రంగా ఐ4 సీ పనిచేస్తోందని తెలిపారు. సైబర్ మోసగాళ్ల నుంచి రూ.5,489 కోట్లు స్వాధీనం చేసుకున్నామని, 12 లక్షలకుపైగా మొబైల్ ఫోన్లు బ్లాక్ చేశామని, 13 లక్షలకుపైగా బ్యాంకు ఖాతాలను సీజ్ చేశామని అధికారులు కేంద్ర మంత్రికి వివరించారు. కాగా, సైబర్ నేరగాళ్ల నుంచి స్వాధీనం చేసుకున్న సొమ్మును బాధితులకు తిరిగి ఇచ్చే నిబంధనలను సులభతరం చేయాలని అధికారులను సంజయ్ ఆదేశించారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ భేటీ అయ్యారు. సోమవారం పార్లమెంట్‌లోని అమిత్ షా కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు.

## 24/7 డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు

కరీంనగర్ , ఆగస్టు 18 (సందేశం టైమ్స్): మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కరీంనగర్ పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. నగరవ్యాప్తంగా ప్రతి రోజు ట్రాఫిక్ పోలీసులు, సివిల్ పోలీసులు పగలు, రాత్రి సమయాల్లో బ్రీత్‌ఎనలైజర్ పరికరాలతో డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇదివరకు రాత్రి పూట మాత్రమే డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. తాజాగా పగలు, రాత్రి అంటూ తేడా లేకుండా ఆకస్మికంగా రోడ్లపై తనిఖీ నిర్వహిస్తున్నారు. ఒక్కసారి డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీల్లో వాహనదారుడు పోలీసులకు చిక్కితే జైలు శిక్ష లేదా జరిమానా నుంచి తప్పించు కోలేక పోతున్నారు. డ్రంకెన్‌డ్రైవ్ కేసుల్లో న్యాయస్థానాలు ఒక రోజు నుంచి 3 నెలల వరకు జైలుశిక్షలు విధిస్తున్నాయి. దీంతో వాహనదారులు బెంబేలెత్తున్నారు.

మద్యం మత్తులో ప్రమాదాలు

మద్యం సేవించి వాహనాలు నడుపడంతో ప్రమాదాలు జరిగి వాహనం నడిపివారితో పాటు రోడ్డుపై వెళ్తూ అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రయాణికులను చేరవేసే వాహనాల డ్రైవర్లకు కూడా డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండడంతో వివిధ రకాల ఇబ్బందులు తగ్గిపోయాయి. మహిళలు అభద్రతాభావానికి లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ప్రయాణాలను కొనసాగిస్తున్నారు.

# సూర్యాపేట జిల్లాలో అర్హత లేని వైద్యులు ఆసుపత్రులు నిర్వహిస్తూ వైద్యం చేసినట్లయితే కఠిన చర్యలు

## - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

తుంగతుర్తి లోని సాయి బాలాజీ ఆస్పత్రిలో అబార్షన్ సమయంలో వైద్యం వికటించి మృతి చెందిన మహిళ కేసు పై జిల్లా కలెక్టర్ తీవ్రంగా స్పందించారు . ఈ విషయంపై తక్షణమే విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి. చంద్రశేఖర్, తుంగతుర్తి లోని సాయి బాలాజీ ఆసుపత్రిని సందర్శించి విచారణ నిర్వహించారు.

తుంగతుర్తి లోని శ్రీ సాయి బాలాజీ హాస్పిటల్ లో శ్రీ కోరివిల్ల శ్రీనివాస్ అనే %=వీూ% వైద్యుడు శ్రీమతి విజేత 28 సం. కి అబార్షన్ చేయగా, అది వికటించడంతో పరిస్థితి ప్రమాదకరంగా మారిందని, మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ వారు వైద్యం చేసేందుకు నిరాకరించడంతో ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించే క్రమంలో విజేత మృతి చెందినట్లు డి ఎం హెచ్ ఓ తెలిపారు. సూర్యాపేట జిల్లాలో అర్హతలేని వైద్యులు,ఆసుపత్రులు నడుపుతున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకొంటామని ఆయన హెచ్చరించారు. జిల్లాలో ఎలాంటి అర్హత లేకుండా వైద్యం చేస్తున్న ఆర్ఎంపీ లపై కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే ఎలాంటి అనుమతి లేకుండా అర్హత లేని డాక్టర్లతో ఆసుపత్రులు నిర్వహిస్తూ స్థాయిని మించి వైద్యం చేస్తే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 మరియు %ూజూచీఱ ాాజు% ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం.

**ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదుల స్వీకరించిన జిల్లా ఎస్పీఫిర్యాది సమస్యలను విని, వారి సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి చేయవలసిందిగా యస్.హెచ్.ఓ లకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తేది: 18.08.2025 సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను ఓపికగా విని, తక్షణ పరిష్కారం కోసం సంబంధిత యస్.హెచ్.ఓ. లకు ఫోన్ ద్వారా మాట్లాడి, వారి సమస్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. చట్టాన్ని అమలు పరచడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, చట్టప్రకారం కేసులను పరిష్కరించాల్సిందిగా యస్.హెచ్.ఓ. లకు సూచనలు చేయడం జరిగింది.

జిల్లా ప్రజలు తమ సమస్యకు పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా స్వచ్ఛందంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించేందుకు, సత్వర న్యాయం చేసేందుకు, పోలీసుశాఖ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలసిందిగా జిల్లా ఎస్పీ సూచించారు.

# ఖేడ్ ఆర్టీసీ డిపోను సందర్శించిన. ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుష్రోష ఖాన్





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 18ఆగస్టు సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో ఆర్టీసీ డిపోను సోమవారం ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుష్రోష ఖాన్ ,మెదక్ ప్రాంతీయ అధికారి విజయ భాస్కర్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ఎస్ హెచ్ కె మూర్తి, డిప్యూటీ సిపిఎం. హైదరాబాద్ జోన్ శ్రీనివాస్,కలిసి సందర్శించారు.అనంతరం ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుష్రోష ఖాన్ ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయంలో ఖేడ్ ఆర్టీసీ సంబంధించిన రికార్డులు మరియు ఆర్టీసీ గ్యారేజ్ పరిశీలించారు.అనంతరం ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుష్రోష ఖాన్ మాట్లాడుతూ ... ఆర్టీసీ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ప్రయాణికుల చూడడమే మా ఆర్టీసీ డ్రైవర్, కండక్ట్ బాధ్యత అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేశయ్య, అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు, మెకానికల్ ఇంజనీరింగ్ దాశరథ్ రావు, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చందూలాల్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, ఆర్టీసీ బృందం తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో మంత్రి దామోదర్ సమావేశం



సందేశం టైమ్స్ : నారాయణాఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి ఆగష్టు 18:రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సంగారెడ్డి లోని తన నివాసంలో అందోల్ నియోజక వర్గం లోని అన్ని మండలాల లో పంచాయత్ రాజ్ శాఖ అద్వర్యం లో చేపట్టుతున్న నూతన రోడ్ల నిర్మాణం , మరమ్మత్తులు , ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు , పునర్ నిర్మాణ పనులపై పంచాయితీ రాజ్ శాఖ జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సమీక్షలో అందోల్ నియోజక వర్గం లో పంచాయిత్ రాజ్ శాఖ అద్వర్యం లో సుమారు 44 కోట్ల రూపాయలతో చేపట్టుతున్న రోడ్ల అభివృద్ధి పనులు, నూతన రోడ్ల నిర్మాణం , మరమ్మత్తులు, సి సి రోడ్ల నిర్మాణం , హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనులు , గ్రామపంచాయితీ భవనాల నిర్మాణం , అంగన్వాడీ భవనాల నిర్మాణం, మరమ్మత్తులు, గ్రామీణ ఉపాధి పథకం లో చేపట్టుతున్న పనులు , ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు , పునర్ నిర్మాణ పనులను యుద్ధ ప్రతిపాదికపై పూర్తి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా పంచాయితీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు.



# వర్షాలతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన అధికారులు



సందేశం టైమ్: నారాయణాఖేడ్ ప్రతినిధి ఆగష్టు 18మెదక్ జిల్లా భారీ వర్షాలతో రైతన్న ఆగం ఆగం పంట పొలాలు నష్టపోయాయి.అల్లాదుర్గం మండలంలోని సీతనగర్ గ్రామం లొ పంట పొలాలను పరిశిలించిన వ్యవసాయ అధికారులు ఏవోరాజేష్ ఏఈఓ నవీన్ షోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్ సీతానగర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మహిళా సంఘాల ఏర్పాటుకు శిక్షణ కార్యక్రమం

## మండల సమాఖ్య ఏపీఎం అనంతయ్య





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 18ఆగస్టు సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మండలం పరిధిలో మండల సమాఖ్య కార్యాలయంలో సోమవారం ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ప్రభుత్వ ఆదేశానుసారంగా మండల సమాఖ్య ఏపీఎం అనంతయ్య సమక్షంలో కొత్త సంఘాల ఏర్పాటు గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది.అనంతరం మండల సమాఖ్య ఏపీఎం అనంతయ్య మాట్లాడుతూ... ముఖ్యంగా గ్రామాల్లో వృద్ధుల సంఘాలు,దివ్యాంగుల,కిషోర బాలికల సంఘాలు ఏర్పాటు అవగాహన కల్పించడం జరిగింది. తదుపరి నూతన బాధ్యతలు స్వీకరించిన ఏపీఎం అనంతయ్య కు మండల సీసీలు,వీఓఏలు, అకౌంటెంట్ సంజీవ్, మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన గ్రామ సంఘానికి అయిదుగురు గ్రామ సంఘం పాలకవర్గం సభ్యులు, వివిధ గ్రామాలకు చెందిన విఓఏ లు, మండల సమాఖ్య అధ్యక్షులు,సీసీ లు, మండల సమాఖ్య అకౌంటెంట్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ -రాహుల్ రాజ్ పి ఎస్



సందేశం టైమ్స్ : నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్చార్జి మెదక్ జిల్లా టెక్మాల్ మండలం బొడ్మట్పల్లి గ్రామంలో నిన్న అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి పలు షాపులు,ఇండ్లు,రోడ్లు ధ్వంసం అయ్యాయి.ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వరద ప్రాంతాలను సందర్శించి, ప్రభుత్వం పరంగా అన్ని విధాల ఆదుకుంటామని బాధిత కుటుంబాలకు చెప్పారు, ఈ కారక్రమంలో ఆర్ డి వో రమాదేవి,డి పి ఓ యాదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్,గ్రామ పెద్దలు,నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# శివాలయానికి ఆటోమేటిక్ ఆర్తి యంత్రం

## యూత్ ఉపాధ్యక్షులు శివకాంత్ పాటిల్



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 18ఆగస్టు సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో మైయికోడ్ గ్రామంలో శివాలయంలో సోమవారం శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో దుదగోండ గ్రామానికి చెందిన నారాయణఖేడ్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు శివకాంత్ పాటిల్ మరియు సతీమణి తన కలిసి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శివాలయానికి ఆటోమేటిక్ ఆర్తి యంత్రాన్ని బహుకరించారు.అనంతరం ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# సంపాదకీయం

## పులివెందుల పులి పిల్లి శాపనార్థాలు

ధర్మో రక్షతి రక్షితః ..ధర్మాన్ని నీవు రక్షిస్తే ధర్మం నిన్ను రక్షిస్తుంది. పులివెందుల%–%ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు జరిగిన ఎన్నికలపై ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చేసిన విమర్శలు విన్న తర్వాత ఈ సూక్తి గుర్తుకురాకుండా ఉండదు. ‘ఈ ఎన్నికలలో అధికార కూటమి అరాచకంగా వ్యవహరించింది. దొంగ ఓట్లతో గెలిచిన గెలుపు కూడా ఒక గెలుపేనా? ఇలా అయితే ప్రజాస్వామ్యం ఏమి కావాలి? ముఖ్యమంత్రి నరకానికి పోతాడు!’ అని జగన్‌రెడ్డి అండ్ కో చేస్తున్న ఆక్రందనలు రాజకీయ ప్రత్యర్థులకు శ్రవణానందకరంగా ఎందుకు మారాయి? జగన్‌రెడ్డి పరోక్ష మద్దతుదారులు, అభ్యుదయవాదుల ముసుగులో ఉన్న జగన్‌రెడ్డి శ్రేయోభిలాషులు కూడా ‘ఇది అన్యాయం’ అని గట్టిగా ఎందుకు నిలదీయలేకపోతున్నారు? మనం విత్తే విత్తును బట్టే ఆ చెట్టు కాయలు ఉంటాయని జగన్‌రెడ్డి ఇటీవల తరచుగా చెబుతున్నట్టుగానే అధికారంలో ఉన్నప్పుడు ఆయనగారు చేసిన అరాచకాలు ఇప్పుడు ఖర్మ రూపంలో ఎదురొస్తున్నాయి. ఖర్మ ఫలాన్ని అనుభవించాల్సిందే. అందుకే పులివెందులలో జరిగినవి ఎన్నికలే కాదని జగన్ అండ్ కో ఆక్రోశిస్తున్నా అన్యుల చెవికి ఎక్కడం లేదు. అయినా ‘పులి బిడ్డ’, ‘పులివెందుల పులి’ అని కీర్తించబడుతున్న జగన్‌రెడ్డి పిల్లి శాపనార్థాలు పెట్టడం ఏమిటి? బెబ్బులి పులిలా గాండ్రించకుండా.. ముసలివాడైన చంద్రబాబు రామా కృష్ణా అనుకోకుండా ఇలా ఎందుకు చేస్తున్నాడు? ‘నరకానికి పోతాడు.. బహుశా ఆయనకు ఇవే చివరి ఎన్నికలు’ అని పిల్లి శాపనార్థాలు పెట్టడం ఏమిటి? పులికి బేలతనం ఉండదు కదా? ఆకలితో అలమటిస్తున్నా పులి గడ్డి మాత్రం తినదు. మన జగన్‌రెడ్డి కూడా ప్రతీకారం తీర్చుకోవడానికి అదను కోసం వేచిచూడకుండా బీద అరుపులు, పిల్లి శాపనార్థాలు పెట్టడం ఏమిటి? తాను మాత్రం ఉట్టి కట్టుకొని నూరేళ్లపాటు ఊరేగుతానని, 75 ఏళ్ల వయసుకు చేరుకున్న చంద్రబాబు పరిస్థితి ఇవాళో రేపో అన్నట్టుగా ఉందని వాగడం ఏమిటి? ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కూడా వచ్చే నెలతో 75 ఏళ్లు నిండుతాయి. ఆయనను కూడా ఇవాళో రేపో అని అనగలవా? అంతెందుకు, ప్రపంచ దేశాలను, మరీ ముఖ్యంగా మన దేశాన్ని సుంకాల పేరిట వేధిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు 79 ఏళ్లు. ఈ వాస్తవాలను మరిచి చంద్రబాబు జీవించి ఉన్నంత కాలం ఆయనతో నేను రాజకీయంగా పోటీ పడలేను అన్నట్టుగా జగన్ రోదన ఉంది. పులివెందుల అంటే అది తమ కుటుంబ అడ్డా అని, అక్కడ మరొకరికి చోటు లేదు బిడ్డా అన్నట్టుగా ఇంతకాలం విర్రవీగడం వల్లనే ఇప్పుడు ఈ ఆవేదన. రాజ్యాలు, సామ్రాజ్యాలు కుప్పకూలిపోయాయి. రాజులు, చక్రవర్తుల చిరునామాలు గల్లంతయ్యాయి. ఒకప్పుడు రవి అస్తమించని సామ్రాజ్యంగా కీర్తించబడిన బ్రిటన్ ప్రస్తుత పరిస్థితి ఏమిటి? అలాగే పులివెందుల అయినా మరొకటి అయినా ఏదీ ఎవరికీ సొంతం కాదు. ప్రజాస్వామ్యంలో అలా సాధ్యం కాదు కూడా. ఇంతకూ పులివెందులలో ఏమి జరిగింది? జగన్‌రెడ్డి కథ అడ్డం తిరగడానికి కారణం ఏమిటి? నిజంగా జగన్ అండ్ కో ఆరోపిస్తున్నట్టుగా దొంగ ఓటర్లు వచ్చి పడటం వల్లనే వైసీపీకి డిపాజిట్ కూడా గల్లంతయిందా? లేక ప్రజల్లో నిజంగానే జగన్ పట్ల విముఖత ఏర్పడుతోందా? అన్నది పరిశీలించాలి.%తన హయాంలో జరిగిన స్థానిక ఎన్నికల సందర్భంగా జగన్‌రెడ్డి అన్ని హద్దులూ దాటారు. ప్రత్యర్థి పార్టీకి చెందిన వాళ్లను నామినేషన్లు కూడా వేయనీయలేదు. ఇప్పుడు పులివెందులలో పోలింగ్ కేంద్రాలలో తమ పార్టీ ఏజెంట్లను కూడా ఉండనివ్వలేదు అని జగన్‌రెడ్డి వాపోతున్నారు. ఇప్పుడు కనీసం నామినేషన్లు అయినా వేసుకోనిచ్చారు కదా అని సంతృప్తిపడటం మంచిదేమో. తిరుపతి పార్లమెంటు స్థానానికి జరిగిన ఉప ఎన్నిక సందర్భంగా తిరుపతి పట్టణంలో విచ్చలవిడిగా దొంగ ఓట్లు వేయించుకోలేదా? అప్పుడు అదంతా న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా జరిగిందని చెప్పుకొన్నారు కదా? ఆనాడు మీరు ఏర్పరిచిన దారిలోనే ఇప్పుడు కూటమి ప్రభుత్వం నడిచి ఉంటుంది. అందుకే జగన్ అండ్ కోను ఇప్పుడు ఎవరూ పట్టించుకోవడం లేదు. అప్పట్లో 90 శాతానికి పైగా స్థానిక సంస్థలలో జయకేతనం ఎగురవేశామని సంబరపడ్డారు కదా? ప్రజల్లో ప్రభుత్వం పట్ల సానుకూలత పెరిగిందని మీ చర్యలను సమర్థించుకున్నారు కదా? ఇప్పుడు కూటమి నేతలు కూడా అదే పనిచేస్తున్నారు. నిజానికి స్థానిక సంస్థల ఫలితాలు అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలంగానే ఉంటాయి. నూటికి నూరు శాతం స్థానిక సంస్థలను కైవసం చేసుకున్నప్పటికీ సాధారణ ఎన్నికల్లో ఫలితాలను ప్రభావితం చేయలేరు. తెలంగాణలో కూడా కేసీఆర్ పార్టీ దాదాపుగా అన్ని స్థానిక సంస్థలను సొంతం చేసుకుంది. అయినా 2023లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఓటమి నుంచి తప్పించుకోలేకపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డి పరిస్థితి కూడా ఇంతే. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో కూడా స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఏం చేశారో మరచిపోతే ఎలా?జగన్‌రెడ్డి రాజకీయాల్లోకి ప్రవేశించక ముందు వరకు తెలుగునాట రాజకీయాల్లో కొన్ని ఉన్నత ప్రమాణాలు పాటించేవారు. రాజశేఖరరెడ్డి, చంద్రబాబు నాయుడు ప్రధాన ప్రత్యర్థులుగా తెలుగునాట రాజకీయాలు సాగినప్పుడు కూడా ఈ ప్రమాణాలను పాటించారు. రాజశేఖరరెడ్డిని పులివెందులలో ఓడించడానికి, కుప్పంలో చంద్రబాబును ఓడించడానికి వారు ఇరువురూ ప్రత్యేకంగా వ్యూహాలు రచించి అమలు చేయలేదు. నిజానికి పులివెందులలో వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబానికి బయట ప్రచారం జరుగుతున్న స్థాయిలో ప్రజలలో మద్దతు లేదు. 1996 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఈ విషయం రుజువైంది.

## సర్దార్ సర్వయీ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి



సందేశం టైమ్స్: సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి ఆగస్టు 18: వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ .సర్దార్ సర్వయీ పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవం పురస్కరించుకొని, సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన నూతన విగ్రహాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సర్దార్ పాపన్న గారి పోరాటాలు, త్యాగాలు వెనకబడిన వర్గాల గౌరవాన్ని కాపాడటమే కాకుండా సామాజిక సమానత్వానికి మార్గదర్శకమయ్యాయని అన్నారు. ఆయన జయంతిని రాష్ట్ర స్థాయి వేడుకలుగా జరపడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి జి ఐ ఐ సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి, సంగారెడ్డి నియోజకవర్గం శాసన సభ్యులు చింతా ప్రభాకర్ ,జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## పివి.ప్రభాకర్ రావు జన్మదిన వేడుకలు

## -శుభాకాంక్షలు తెలిపిన టీవైజేఏఫ్





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 18ఆగస్టు: మాజీ ప్రధానమంత్రి పీవీ. నరసింహారావు కుమారుడు, పీవీ గ్లోబల్, టీవైజేఏఫ్ చైర్మన్ పీవీ ప్రభాకర్ రావు జన్మదిన వేడుకలు సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సంగారెడ్డి జిల్లా తెలంగాణ యూత్ ఫెడరేషన్ (టీవైజేఏఫ్) నాయకులు చాపల సత్యం, మిద్దె మల్లేశం, కె.జైపాల్ రెడ్డి (మునిపల్లి), వి.వెంకట్ గౌడ్, బి.వెంకటేశం, కె. రాజు యాదవ్, మల్లేష్ యాదవ్, రమేష్, జయకృష్ణ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో టీవైజేఏఫ్ డాక్టర్ తనువుల జితేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రోజువారీ కూలీ.. ఏడుగురికి ప్రాణదాత



### కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గుంటూరు జిల్లా వాసి కంచర్ల సుబ్బరాజు

### బ్రెయిన్ డెడ్ అని ప్రకటించిన వైద్యులు

### అవయవదానానికి కుటుంబ సభ్యుల అంగీకారం

తెనాలి రూరల్, ఆగస్టు 18 (సందేశం టైమ్స్):కూలి పనులు చేసుకుంటేనేగానీ రోజు గడవని పేద కుటుంబం వారిది. అయినా వారు చూపిన మానవత్వం ఏడుగురి జీవితాల్లో వెలుగు నింపింది. గుంటూరు జిల్లా తెనాలి మండలం సోమసుందరపాలేనికి చెందిన కంచర్ల సుబ్బరాజు (60), కంచర్ల వెంకటలక్ష్మి దంపతులు. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. కూలి పనులు చేసుకుంటూనే సుబ్బరాజు కుటుంబాన్ని నెట్టుకొచ్చారు. సొంత స్థలం, ఉండటానికి ఇల్లు కూడా లేదు. వయసు పైబడటంతో గ్రామంలో తోపుడుబండిపై పండ్లు అమ్ముకుంటున్నారు. పక్షవాతంతో ఇటీవల సుబ్బరాజు మంచం పట్టారు. ఈనెల 10న గుంటూరులోని రమేశ్ హాస్పటల్‌ను సంప్రదించగా.. అక్కడి వైద్యులు సుబ్బరాజుకు బ్రెయిన్ డెడ్ అని ధ్రువీకరించారు. అవయవదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. పెద్దదిక్కును కోల్పోయిన బాధలో ఉన్న భార్య, పిల్లలు మరికొందరి ప్రాణాలు నిలబడతాయనే సదుద్దేశంతో అవయవదానానికి అంగీకరించారు. దీంతో సుబ్బరాజు ఊపిరితిత్తులను చెన్నైలోని రెండు ప్రాంతాలకు, కిడ్నీల్లో ఒకటి రమేశ్ ఆస్పత్రికి, మరొకటి ఎయిమ్స్‌కు, కాలేయాన్ని రమేశ్ ఆస్పత్రికి, కళ్లు ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రికి తరలించారు. ఏడుగురికి పునర్జీవితాన్ని అందించేలా ముందుకు వచ్చిన సుబ్బరాజు కుటుంబానికి కేంద్రసహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, పలువురు మానవతావాదులు అభినందించారు. సుబ్బరాజు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు. మృతదేహానికి ఎమ్మెల్సీ ఆలపాటి నివాళులు అర్పించారు. అవయవదానంతో సుబ్బరాజు చిరంజీవిగా నిలిచారన్నారు. తహసీల్దార్ గోపాలకృష్ణ కూడా సుబ్బరాజు మృతదేహానికి నివాళులర్పించారు. అవయవదానానికి సంబంధించిన సర్టిఫికెట్లు, మట్టి ఖర్చులకు రూ. 10 వేలు అందించారు. కేంద్ర మంత్రి పెమ్మసాని వ్యక్తిగత కార్యదర్శి గ్రామంలోనే ఉండి అంతిమ సంస్కారాల ఏర్పాట్లకు పర్యవేక్షించారు.

# నెరవేరిన 'ఆశ'



ఇచ్ఛాపురం, ఆగస్టు 18 (సందేశం టైమ్స్): ఆశా కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం వరాలు ప్రకటించింది. కొన్నాళ్లుగా వారు డిమాండ్ చేస్తున్న మూడు హామీలు అమలు చేయాలని నిర్ణయించింది. ప్రసూతి సెలవులను 180 రోజులు ప్రకటించింది. తొలి, రెండో ప్రసవాలకు మూడేసి నెలలు చొప్పున వేతనంతో కూడిన సెలవులను మంజూరు చేయనుంది. అలాగే సర్వీసు పూర్తిచేసుకున్న వారికి గ్రాట్యూటీని రూ.1.50లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించింది. పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఇటీవల ఉత్తర్వులు జారీచేశారు. ప్రభుత్వ నిర్ణయంతో జిల్లాలో 2,785 మంది ఆశా కార్యకర్తలకు లబ్ధి చేకూరనుంది. ప్రస్తుతం వీరికి గౌరవ వేతనంగా నెలకు రూ.10వేలు అందిస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో సమానంగా గ్రామస్థాయిలో ఆరోగ్యపరంగా ఆశా కార్యకర్తలు సేవలందిస్తున్నారు. వైసీపీ పాలనలో ఆశా కార్యకర్తలపై తీవ్ర నిర్లక్ష్యం కొనసాగింది. 2019 ఎన్నికలకు ముందు ఎన్నెన్నో హామీలు ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత మరిచిపోయారు. ఉద్యోగ భద్రత లేదు. సమాన పనికి సమాన వేతనం లేదు. ఆపై కరోనాలాంటి కష్టకాలంలో సేవలందించి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ముందు ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీలను సైతం నిలిపివేశారు. దీంతో ఆశాకార్యకర్తలు ఆందోళన చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో.. తాము అధికారంలోకి వస్తే ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరిస్తానని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఈ మేరకు తాజాగా ప్రసూతి సెలవు, గ్రాట్యుటీ, పదవీ విరమణ వయసు పెంపు అమలు చేయనున్నట్లు ప్రకటించడంతో ఆశా కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే తమ గౌరవ వేతనాన్ని కూడా పెంచాలని కొంతమంది ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



వజ్రపుకొత్తూరు, ఆగస్టు 18 (సందేశం టైమ్స్):పూండి రైల్వే స్టేషన్ వద్ద సాయంత్రం గూడ్స్ రైలు ఢీకొన్న ఘటనలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు పలాస జీఆర్పీ ఎస్ఐ ఎ.కోటేశ్వరరావు తెలిపారు. మృతుడి వయస్సు 30 ఏళ్లు ఉండొచ్చని, పింక్ కలర్ టీషర్ట్, సిమెంట్ కలర్ షాట్ ధరించి ఉన్నారని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోస్టుమర్టం నిమిత్తం పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. మృతుడి వివరాలు తెలిసినవారు 94406 27567 ఫోన్ నెంబరులో సంప్రదించాలని జీఆర్పీ ఎస్ఐ కోరారు.

# వేంపల్లెలో అధ్వానంగా మారిన పారిశుధ్యం

### విష జర్వం సోకి విద్యార్థి మృతి
### పారిశుధ్యంపై అధికారులు దృష్టి పెట్టాలంటూన్న ప్రజలు



వేంపల్లె ఆగస్టు 18 (సందేశం టైమ్స్): వేంపల్లె పారిశుధ్యం అధ్వానంగా మారి పోవడం జరిగింది. దీంతో వేంపల్లె గ్రామంలో ఎక్కడ చూసిన చెత్తతో కూడిన దిబ్బలు దర్శనం ఇస్తున్నాయి. దానికి తోడు దోమలు కూడ విపరీతంగా పెరిగి పోవడంతో పాటు పందుల బెడద కూడ ఎక్కువైంది. దీంతో ప్రజలు దోమకాటుకు గురై వ్యాధుల భారిన పడి ఆసుపత్రుల పాలు అవుతున్నారు. దోమలు విపరీతంగా పెరిగి పోవడంతో శ్రీరాంనగర్ వీధిలో ప్రభుత్వ పాఠశాలలో 4వ తరగతి చదివే బింగి రఘు వరన్ (9) అనే విద్యార్థి తెల్లవారుజామున విష జర్వంతో మృతి చెందాడు. కాలేజీ రోడ్డులోని శ్రీరాంనగర్ లో నివాసం ఉంటున్న బింగి ఓబులేసు, భారతిలకు ఇద్దరు పిల్లలు ఉండగా రఘు వరన్ శ్రీరాంనగర్ లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాడు. విద్యార్థి ఇంటి సమీపంలో ఉన్న ఖాళీ స్థలంలో పారిశుధ్యం అధ్వానంగా ఉండడంతో పందుల కూడ కలియ తిరగడం జరుగుతున్నది. దానికి తోడు దోమలు విపరీతంగా పెరిగి పోవడంతో గత మూడు రోజులు కిందట విద్యార్థి రఘు వరన్ కు జర్వం రావడంతో వేంపల్లెలోని ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో చూపించినట్లు విద్యార్థి తండ్రి ఓబులేసు తెలిపారు. రఘు వరన్ కు జర్వం తగ్గక పోవడంతో కడప రిమ్స్ కు తరలించి చికిత్స చేసి మెదడుకు జర్వం సోకినట్లు వైద్యులు చెప్పడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని సిమ్స్, రూయాకు తీసుకొని వెళ్లినట్లు చెప్పారు. అయితే సిమ్స్, రూయాలో బెడ్లు లేక పోవడంతో తిరిగి కడప రిమ్స్ కు తీసుకొని వచ్చి రఘు వరన్ కు చికిత్స చేయించినట్లు తెలిపారు. పరిస్థితి మిషమించి విద్యార్థి విష జర్వంతో మృతి చెందాడని తల్లిదండ్రులు వాపోయారు. విద్యార్థి మృతి చెందడంతో అ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు కూడ విద్యార్థి భౌతికాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బెల్దారి పనులు చేసుకొని పిల్లలను చదివించు కొంటున్న సమయంలో విష జర్వంతో తన బిడ్డ మృతి చెందాడని విద్యార్థి తండ్రి ఓబులేసు వాపోయాడు. వేంపల్లెలో ఎక్కడ చూసిన చెత్తతో నిండి పోయి దిబ్బలుగా మారి పోవడంతో దోమలు విపరీతంగా పెరిగి పోవడం వలనే వ్యాధులు ప్రభలుతున్నాయాని ప్రజలు అంటున్నారు. ఖాళీ స్థలాల్లో ఉన్న చెత్తను అధికారులు తొలగించి దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని అంటున్నారు. డ్రెయినేజీ వ్యవస్థ కూడ సరిగా లేక పోవడం వలన వర్షపు నీరు కూడ ఎక్కడ పడితే అక్కడ నిల్వ ఉండడంతో ప్రజల ప్రాణాలకు నష్టం కలుగుతున్నదని అంటున్నారు.

# వణుకుతున్న వంతెనలు




కోటవురట్ల, ఆగస్టు 18 (సందేశం టైమ్స్):మండలంలోని పలు పురాతన వంతెనలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ వంతెనలు 125 ఏళ్ల క్రితం బ్రిటిష్ పాలకుల హయాంలో నిర్మించినవి. అప్పటి నుంచి ఇవి ఎటువంటి మరమ్మతులకు నోచు కోలేదు. వీటి పైనుంచి భారీ వాహనాలు వెళుతున్నప్పుడు ప్రకంపనలు వస్తున్నాయని ఆ ప్రాంతవాసులు చెబుతున్నారు%మండలంలో చిన్నవి ఆరు, పెద్దవి నాలుగు పురాతన వంతెనలు ఉన్నాయి. వీటికి ఇప్పటి వరకు ఎటువంటి మరమ్మతులు చేయలేదు. దీంతో చాలా వరకు బలహీనంగా ఉన్నాయి. కాగా నర్సీపట్నం నుంచి కోటవురట్ల మీదుగా రేవుపోలవరం అడ్డురోడ్డు వెళ్లే మార్గంలోని వంతెన శిథిలావస్థకు చేరింది. ఏ క్షణంలోనైనా కూలిపోయే పరిస్థితిలో ఉంది. నర్సీపట్నం నుంచి అడ్డురోడ్డు వెళ్లే ప్రధాన రహదారిలో పది టన్నుల లోడు సామర్థ్యం ఉన్న వాహనాలకు మాత్రమే రాకపోకలకు అనుమతి ఉంది. అయితే రోలుగుంట ఒడ్డుమేట నుంచి రోజూ రేయింబవళ్లు రేవుపోలవరం సముద్ర తీరంలోని కంపెనీ నిర్మాణ పనుల కోసం సుమారు 50 టన్నుల సామర్థ్యంతో నల్లరాయి లోడుతో టిప్పర్లు, లారీలు నిత్యం యథేచ్ఛగా తిరుగుతున్నాయి. రోజూ సుమారు 50 నుంచి 70 లారీలు ఈ మార్గంలో వెళుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అసలే శిథిలావస్థకు చేరిన ఈ వంతెనపై అధిక బరువుతో టిప్పర్లు, లారీలు తిరుగుతుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. మొన్నటి వరకు ఈ వాహనాలు నర్సీపట్నం మండలం పెదబొడ్డేపల్లి నుంచి మాకవరపాలెం మీదుగా తాళ్లపాలెం వరకు రాకపోకలు సాగించేవి. అయితే అధిక లోడుతో వస్తున్న వాహనాలపై తాళ్లపాలెం పోలీసులు కేసులు నమోదు చేస్తుండడంతో డ్రైవర్లు ఈ వాహనాల రూట్ మార్చి పెదబొడ్డేపల్లి నుంచి కోటవురట్ల మీదుగా అడ్డురోడ్డు వెళుతున్నారు. దీంతో ఈ మార్గంలో బలహీనంగా వంతెనలు ఏ క్షణంలోనైనా కూలిపోయే ప్రమాదం ఉంది.

# తిరుపతి ఆటో డ్రైవర్ యూనియన్ జిల్లా రెండో మహాసభను జయప్రదం చేయండి : సిఐటియు




పుత్తూరు టౌన్ ఆగస్టు 18 (సందేశం టైమ్స్): ఆటో కార్మికుల తిరుపతి జిల్లా రెండవ మహాసభ ఈనెల 19 వ తేదీన వేమన విజ్ఞాన కేంద్రంలో జరుగుతుంది అందులో ఆటో కార్మికులు.పాల్గొని జయప్రదం చేయాలని. పుత్తూరు ఆటో స్టాండ్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికుల కరపత్రం విడుదల చేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్ ఆటో యూనియన్ కార్యదర్శి ఏ విజయ్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ఆటో కార్మిక సమస్య పైన అనేకవైనటి పోరాటాలు చేసి ఫలితాల సాధించారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా వాగ్దాన చేశారు మేం అధికారానికి వస్తే పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గిస్తామని, సబ్సిడీలో ఎలక్ట్రికల్ ఆటోలు అందజేస్తామని, ఆటో స్టాండ్ లోనే చార్జింగ్ పాయింట్స్ ఏర్పాటు చేస్తామని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి అవి ఏవి అమలు.చేయకుండా,ఇప్పుడు అధికారులకు వచ్చినాక ఉచిత బస్సు పథకం మా జీవితాలకు ఉరితాడు లాగా బిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ ,ఎం.ఏ చేసి ఉపాధి లేకుండా ఆటో తోలుకొని జీవనం.కొనసాగుతున్నటువంటి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కోరారు పై సమస్యలను ఈ మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు ఈ మహాసభలో జిల్లాలోని ఆటో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏ విజయ్, యాషన్ భాష, రామలింగం, సుబ్రహ్మణ్యం, దేవా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొల్లేరుకు వరద



కైకలూరు/మండవల్లి, ఆగస్టు 18 (సందేశం టైమ్స్)::బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో కొద్దిరోజులుగా కురు స్తున్న వర్షాలకు కొల్లేరులో వరద ఉధృతి పెరిగింది. గతం లో ఎన్నడూ లేని రీతిలో కొల్లేరుకు ఎగువ 64 డ్రెయిన్ల నుంచి పెద్దఎత్తున వరద నీరు రావడంతో కొల్లేరు ఉగ్ర రూపం దాల్చింది. దీంతో మండవల్లి మండలంలోని కొల్లేటి లంక గ్రామాలకు ప్రధాన రహదారి అయిన పెద్దఎడ్లగాడి వద్ద పెనుమాకలంక ఆర్అండ్‌బీ రహదారి ఉదయానికే మూడుచోట్ల వరద నీటిలో చిక్కుకోవడంతో రాకపోకలు నిలిచాయి. వరదనీటి ఉధృతితో మణు గూలూరులంక, పెనుమాకలంక, నందిగామలంక, శ్రీరామ్‌నగర్, ఇంగిలిపాకలంక, నుచ్చుమిల్లి, తక్కెళ్లపాడు, పుల్లపర్రు గ్రామాలకు ముంపు పొంచి ఉంది. కైకలూరు మండలంలో కొల్లేటికోటలోని సర్కారు కాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. ఆటపాక పక్షుల కేంద్రం వద్ద పోల్‌రాజ్ డ్రెయిన్ పొంగడంతో ఏలూరు రూరల్ మండలం కోమటి లంకకు రాకపోకలు నిలిచిపోయాయి.

# త్వరలో విద్యార్థులకు ముఖ హాజరు



ఒంగోలు విద్య, ఆగస్టు 18 (సందేశం టైమ్స్):ప్రభుత్వ రంగ పాఠశాలల్లో విద్యార్థులకు కూడా ముఖ హాజరు అమలులోకి రానుంది. ఈమేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ యాప్‌లో విద్యార్థుల ముఖహాజరు ఎలా వేయాలో తెలియజేస్తూ ఒక నోట్ రావ డంతో ఇది ఖాయమన్న నిర్ధారణకు ఉపాధ్యాయులు వస్తున్నారు. ఇప్పటికే ఉపాధ్యాయుల ముఖహాజరు అమలులో ఉంది. సరైన సమయంలో హాజరు నమోదు కాక టీచర్లు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులందరికీ ముఖహాజరు నమోదు చేయాలంటే ఎంత సమయం పడుతుందోనని టీచర్లు ఆందోళన చెందుతున్నారు. పనిభారం కూడా పెరుగుతుందని వాపోతున్నారు.పాఠశాలల్లో లీప్ యాప్‌లో విద్యార్థుల ముఖహాజరు ఎలా నమోదు చేయాలో సోదాహరణంగా వివరించారు. యాప్‌లో ముందుగా స్టూడెంట్ ఆప్షన్‌లో యాక్షన్‌లోకి వచ్చిన తర్వాత సింక్రనైజ్ బటన్ మీద ఒకసారి క్లిక్ చేయాలి. అప్పుడు వ్యక్తిగత లాగిన్/ స్కూలు లాగిన్/హెచ్ఎం లాగిన్‌తో సహా అన్ని లాగిన్లలో విద్యార్థి డేటా కనిపిస్తుంది. యాక్షన్‌లోకి వెళ్లి దాని మీద క్లిక్ చేస్తే అందరికీ ఈ ఆప్షన్ చూపిస్తుంది. ముందుగా టీచర్ ఆప్షన్‌లో టీచర్ సర్వీసెస్‌లోకి వచ్చిన తర్వాత సింక్రనైజ్ బటన్‌పై ఒకసారి క్లిక్ చేస్తే విద్యార్థి ఫేషియల్ డేటా ప్రత్యక్షమవుతుంది.

# మహిళా లోకం.. మహదానందం

◆ ఒంగోలులోని ఆర్టీసీ బస్టాండ్ (ఇన్‌సెట్‌లో) ప్రయాణికులతో ఫుల్ అయిన బస్సు
◆ స్త్రీశక్తితో ఉచిత ప్రయాణంపై సర్వత్రా హర్షం
◆ %జిల్లాలో తొలిసారిగా 90శాతం మహిళల ప్రయాణం
◆ ఆర్టీసీ బస్సులు, బస్టాండ్‌లన్నీ కిటకిట
◆ పురుషులకు సీట్లు దొరకని పరిస్థితి
◆ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు




ఆగస్టు 18 (సందేశం టైమ్స్):పతి ఆడపడుచుకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించడం ఆనందంగా ఉందని మహిళలు వెల్లడిస్తున్నారు. స్త్రీశక్తి పథకం సూపర్ సక్సెస్ అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలో ఆర్టీసీ బస్సులన్నీ కిటకిటలాడాయి. సాధారణ రోజుల్లో 40శాతం మాత్రమే మహిళలు ప్రయాణిస్తుండగా, ఉచిత ప్రయాణం పుణ్యమా అని శనివారం ఒక్కరోజే90శాతం మహిళలు ప్రయాణించారు. అందుకు పెళ్లిళ్ల సీజన్ కావడం ఒక కారణం. దీంతో పల్లెవెలుగు, ఆల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో పురుషులకు సీటు దొరకని పరిస్థితి కనిపించింది. ఆర్టీసీ ఆర్ఎం సత్యనారాయణ, సూపరింటెండెంట్ ఫణికుమార్‌లు ఒంగోలు నుంచి మార్కాపురం వరకు బస్సుల్లో ప్రయాణించి పథకం అమలు తీరును పర్యవేక్షించారు.

ప్రజా ప్రభుత్వ సూపర్ సిక్స్ హామీలలో మరో మైలురాయి పడింది. మహిళలకు ఉచిత ప్రయాణ పథకం శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చింది. దీంతో ప్రతి మహిళ మోములో చిరునవ్వు వెల్లివిరుస్తోంది. వృద్ధులు, విద్యార్థులు, చిరువ్యాపారాలు చేసుకునే మహిళలతోపాటు గృహిణులు మరింత హర్షం వ్యక్తం చేస్తున్నారు. 'చంద్రబాబునాయుడు చల్లంగుండాలి' అని దీవిస్తున్నారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారి ఈ పథకం అమలు కావడం పట్ల ప్రతి మహిళా సంతోషం వెలిబుచ్చుతోంది. జిల్లాలోని అన్ని బస్టాండ్‌లు కిటకిటలాడాయి. పథకం ప్రారంభమైన కొద్ది గంటల నుంచే ఈ పరిస్థితి కనిపించింది. మరో వైపు పెళ్లిళ్ల సీజన్ కావడంతో బస్సులో కాలు పెట్టే పరిస్థితి లేదు. ముఖ్యంగా స్త్రీశక్తి కోసం కేటాయించిన పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లో అత్య?ధిక శాతం మహిళలు ప్రయాణిస్తున్నారు. దీంతో పురుషులకు సీట్లు లభించని పరిస్థితి నెలకొంది. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, సూపరింటెండెంట్ బాలిశెట్టి ఫణికుమార్ ఒంగోలు, సంతనూతలపాడు, చీమకుర్తి, పొదిలి, మార్కాపురం వరకు బస్సులో ప్రయాణించారు. బస్సు కండిషన్, మహిళా ప్రయాణికులకు లభిస్తున్న సౌకర్యాలు, ఎదురవుతున్న ఇబ్బందులను పరిశీలించారు. ఆయా డిపోలలో మహిళల అభిప్రాయాలను తెలుసుకోవడంతోపాటు, సూచనలు అడిగారు. ముఖ్యంగా డిపోలలో మంచినీరు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల సౌకర్యాలను పరిశీలించారు. ఆయా డిపోల మేనేజర్లతో సమావేశమై పథకం విజయవంతమయ్యే విధంగా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు.

# కొత్త బార్లకు నేడు నోటిఫికేషన్



మదనపల్లె టౌన్, ఆగస్టు 18 (సందేశం టైమ్స్): రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎక్సైజ్ పాలసీ విధానంలో నూతన వార్ల ఏర్పాటుకు రెండు జీవోలు విడుదల చేసింది. అందులో 275 జీవో ప్రకారం ఎక్సైజ్ శాఖ పాలసీ 276 జీవోఎం.ఎస్ ప్రకారం నిబంధనలు విడుదల చేసింది. మూడేళ్ల పాటు లైసెన్స్ ఇవ్వనున్న ఈ బార్ల కేటాయింపును వైసీపీ ప్రభుత్వంలో వేలం పాటలు నిర్వహించగా, కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర క్రితం ప్రైవేటు మద్యం దుకాణాల కేటాయింపులో పాటించిన లాటరీ వద్దతిలోనే ఈసారి కొత్త బార్లకు లైసెన్సీలను ఎంపిక చేయనున్నారు. గతంలో ఈ–వేలం పాటల్లో రూ.కోటి వరకు పలికిన ఒక్కో బార్ లైసెన్సు. ఈసారి కొత్త పాలసీ ప్రకారం కేవలం రూ.50 లక్షలు మాత్రమే పలకనుంది. దీంతో మద్యం వ్యాపారుల మధ్య పోటీ పెరిగనున్నట్లు ఎక్సైజ్ శాఖ యోచిస్తోంది. కానీ వైసీపీ ప్రభుత్వ తప్పిదంతో ఏఈఆర్టీ 15 శాతం పెంచడంతో అనుభవం గల మద్యం వ్యాపారులు ఆలోచనలో పడిపోయారు. జిల్లాలో పెరగనున్న బార్ల సంఖ్య జిల్లాలో ఇది వరకు 11 బార్లు, హార్సిలీహిల్స్లో ఒక టూరిజం బార్ నడిచాయి. ఈనెల 31వ తేదీకి ఈ బార్ లైసెన్సులు అన్నీ రద్దు కానున్నాయి.

# భర్త సెల్‌ఫోన్ ఇవ్వలేదని భార్య ఆత్మహత్య




ముదిగుబ్బ, ఆగస్టు 18 (సందేశం టైమ్స్)భర్త సెల్‌ఫోన్ ఇవ్వలేదని భార్య ఆత్మహత్య చేసుకుంది. శ్రీసత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం యాకర్లకుంటపల్లిలో ఈ ఘటన చోటుచేసుకుంది. ముదిగుబ్బ పోలీసుల కథనం మేరకు.. మహారాష్ట్రకు చెందిన సుధీర్ కట్కర్‌కు నీమా కట్కర్(18)తో ఆరునెలల క్రితం వివాహమైంది. వీరు బొగ్గులు కాల్చే పనికి ముదిగుబ్బ మండలానికి వలస వచ్చారు. సాయంత్రం సుధీర్ కట్కర్‌ను సెల్‌ఫోన్ ఇవ్వాలని నీమా కట్కర్ అడిగింది. అతడు చార్జింగ్ లేదంటూ భార్యతో వాగ్వాదం చేసి వెళ్లిపోయాడు. మనస్తాపం చెందిన నీమా కట్కర్ గుడిసె సమీపంలో ఉన్న చెట్టుకు ఉరేసుకుంది.

# రంగురాళ్ల కోసమని వేలంవెర్రిగా



నకరికల్లుఆగస్టు 18 (సందేశం టైమ్స్):మండలంలోని త్రిపురాపురం కొండపై రంగు రాళ్లు, వజ్రాలు దొరుకుతున్నాయని వదంతులతో సుదూర ప్రాంతాల నుండి ప్రజలు తండోపతండాలుగా వచ్చి వెతుకుతున్నారు. స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఆహార వెంట తెచ్చుకొని అక్కడే ఉంటూ రంగురాళ్ల కోసం రోజుల తరబడి వెతుకుతున్నారు. కొద్ది కాలం క్రితం రెవెన్యూ, పోలీసు శాఖలు బెల్లంకొండ బ్రాంచ్ కెనాల్ వద్ద రంగురాళ్ల కోసం కొండపై వెతికితే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బ్యానర్లు కూడా ఏర్పాటు చేశారు. అయినా ఇవేమీ వట్టించుకోకుండానే రోజురోజుకూ అధికంగా వస్తున్న వారి సంఖ్య పెరుగుతుండడంతో పోలీసులు రంగురాళ్ళ వెతుకుతున్న వారందరినీ పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు. గతంలో సత్తెనపల్లి మండలంలోనూ ఇలాంటి వదంతులతోనే పలువురు వెదుకులాడి నిరాశకు గురయ్యారు.

# అడ్రస్ లేని ఎంటెక్ అడ్మిషన్లు



అమరావతి ఆగస్టు 18 (సందేశం టైమ్స్):రాష్ట్రంలో ఎంటెక్ అడ్మిషన్లు అడ్రస్ లేకుండా పోయాయి. షెడ్యూలు ప్రకారం ఈనెల 6న సీట్లు కేటాయించాల్సి ఉంది. అయితే కాలేజీల నుంచి విద్యార్థులకు సర్టిఫికెట్ల జారీలో ఉత్పన్నమైన సమస్యల కారణంగా ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు ఉన్నత విద్యామండలి ఈనెల 4న ప్రకటించింది. సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేస్తామని తెలిపింది. ఆ ప్రకటన జారీ చేసి రెండు వారాలు అవుతున్నా.. ఇప్పటి వరకు అది జరగలేదు. దీనిపై విద్యార్థుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అసలు సీట్లు ఎప్పుడు కేటాయిస్తారో అర్థంకాక అయోమయంలో పడ్డారు. మరోవైపు సర్టిఫికెట్ల జారీ సమస్య కూడా పరిష్కారం కాలేదు. ప్రైవేటు కాలేజీలు, యూనివర్సిటీ కాలేజీలు ఫీజులు కట్టలేదంటూ బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ల మంజూరును నిలిపివేశాయి. ఆరు క్వార్టర్ల ఫీజుల బకాయిలు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఆ మొత్తం చెల్లిస్తేనే.. సర్టిఫికెట్లు ఇస్తామంటూ కాలేజీలు తేల్చి చెబుతున్నాయి. యూనివర్సిటీ కాలేజీలు కూడా 'ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు' అంటూ తెగేసి చెబుతున్నాయి. దీంతో సొంతంగా డబ్బులు కట్టే స్తోమత లేని విద్యార్థులు ఎంటెక్‌లో చేరే అవకాశం కోల్పోతున్నారు. ఈ సమస్యపై ఈ నెల మొదటి వారంలోకథనాలు ప్రచురించింది. స్పందించిన ఉన్నత విద్యామండలి కౌన్సెలింగ్‌ను వాయిదా వేసి, సవరణ షెడ్యూలు జారీ చేస్తామని ప్రకటించింది.

# మాకు న్యాయం చేయండి

అమరావతి,ఆగస్టు 18 (సందేశం టైమ్స్) పేపర్ల నార్మలైజేషన్ ప్రక్రియపై డీఎస్సీ అభ్యర్థులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ అసిస్టెంట్ గణితం పరీక్షలో వేర్వేరు మాధ్యమాల పేపర్లకు ఒకేరకంగా నార్మలైజేషన్ చేయడంవల్ల తమకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డీఎస్సీ పరీక్షల్లో భాగంగా జూన్ 12న స్కూల్ అసిస్టెంట్ గణితం పరీక్ష జరిగింది. ఉదయం సెషన్‌లో తెలుగు మీడియం అభ్యర్థులకు పరీక్ష నిర్వహించగా 20,254 మంది రాశారు. మధ్యాహ్నం తెలుగుతో పాటు కన్నడ, ఒడియా, తమిళం, ఉర్దూ మీడియంలకు కలిపి పరీక్ష జరిగింది. 15,608 మంది ఈ పరీక్షకు హాజరయ్యారు. కాగా, రెండు సెషన్లలో తెలుగు మీడియం అభ్యర్థులు పరీక్ష రాయడంతో అందరికీ కలిపి మార్కులు నార్మలైజేషన్ చేశారు. దీంతో



మధ్యాహ్నం సెషన్‌లో పరీక్ష రాసిన తెలుగు మీడియం అభ్యర్థులకు ఏకంగా ఐదారు మార్కులు పెరిగాయని చెబుతున్నారు. ఒకే మీడియం అభ్యర్థులకు కలిపి నార్మలైజేషన్ చేయాలని, ఇలా వేర్వేరు మీడియంలకు చెందిన పేపర్లను కలిపి చేయడం వల్ల తమకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, దీనిపై డీఎస్సీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డిని వివరణ కోరగా.. నిబంధనల ప్రకారమే నార్మలైజేషన్ చేశామని తెలిపారు. వేర్వేరు మీడియంలు అయినా కలిపి నార్మలైజేషన్ చేయవచ్చన్నారు. దీనిపై అభ్యర్థుల నుంచి వినతులు అందాయని, కానీ వారి వాదన సమంజసం కాదని తెలిపారు.

# పెళ్లి చేసిన చెవినొప్పి..



ఆగస్టు 18 (సందేశం టైమ్స్) మెక్సికోలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న ఆంధ్రా అబ్బాయి...ఒకరోజు అతనికి చెవినొప్పి వచ్చింది...అక్కడే ఓ మహిళా ఈఎన్‌టీ డాక్టర్ వద్దకు వైద్యానికి వెళ్లాడు. చికిత్స తీసుకున్నాడు. వారిద్దరికీ అక్కడ ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. పెద్దలు కూడా ఓకే చెప్పారు. అంతే...ఇద్దరూ ఒక్కటయ్యారు. ఆ అబ్బాయి ఎన్టీఆర్ జిల్లా గన్నవరం శివారు మర్లపాలేనికి చెందిన జాస్తి మురళీ కృష్ణ, సునీత దంపతుల కుమారుడు యశ్వంత్. ఆ అమ్మాయి జ్యాన్యజాయ్ రూయిజ్ అంజర్. గన్నవరంలోని ఓ కల్యాణ మండపంలో రాత్రి భారత సంప్రదాయం ప్రకారం పురోహితులు వీరిద్దరికీ వివాహం జరిపించారు. అదీ సంగతి!

# ఖజానా దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు




రాయదుర్గం/హైదరాబాద్ సిటీ, ఆగస్టు 18 (సందేశం టైమ్స్)ఈనెల 12న చందానగర్ ఖజానా జ్యువెలరీ దుకాణంలో జరిగిన దోపిడీ కేసును సైబరాబాద్ పోలీసులు ఛేదించారు. బిహార్‌కు చెందిన ఏడుగురు దొంగలు ఈ దోపిడీకి పాల్పడినట్లు గుర్తించారు. 48 గంటల్లోనే ఇద్దరు దొంగలను పట్టుకున్నామని మాదాపూర్ డీసీపీ వినీత్ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ దోపిడీ గురించి తెలియగానే 10 బృందాలుగా ఏర్పడి వేట కొనసాగించామన్నారు. టెక్నికల్, సైంటిఫిక్, హ్యూమన్ ఇంటలిజెన్స్‌తో దోపిడీకి పాల్పడింది బిహార్ ముఠాగా గుర్తించామని తెలిపారు. 24 గంటల్లోనే ఏడుగురు నిందితులను గుర్తించి, 48 గంటల్లోనే ఇద్దరు దొంగలను పుణేలో అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ ముఠా దోపిడీకి 20 రోజుల ముందే హైదరాబాద్‌కు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. బతుకుదెరువుకోసం నగరానికి వచ్చిన ఇద్దరు బిహారీలు ఆశీషకుమార్ నానక్‌రామ్‌గూడలో, దీపక్ కుమార్ సాహు జీడిమెట్ల ఆస్‌బెస్టాస్ కాలనీలో ఉంటూ ఓ పరిశ్రమలో పనిచేస్తున్నారు. వివిధ నగరాల్లో దోపిడీలకు పాల్పడుతూ బంగారు ఆభరణాలను దోచేస్తున్న తన ముఠా సభ్యులతో కలిసి హైదరాబాద్‌లో భారీ దోపిడీ చేయాలని పథకం వేశారు. 20 రోజుల క్రితం హైదరాబాద్ చేరుకున్న మరో ఐదుగురు నిందితులు ఆశీష్, దీపక్‌లను కలిశారు. అనంతరం వివిధ ప్రాంతాల్లోని జ్యువెలరీ దుకాణాలను గుర్తించి రెక్కీ చేశారు. చివరకు చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీని ఎంచుకున్నారు. ఈ క్రమంలో 2 సెకండ్ హ్యాండ్ పల్సర్ బైక్‌లను కొనుగోలు చేశారు. ఈ నెల 12న ఉదయం 10:30కు చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీలోకి 4 తుపాకులతో ప్రవేశించారు. స్ట్రాంగ్ రూమ్ తాళాలివ్వాలని డిప్యూటీ మేనేజర్ సతీష‌పై కాల్పులు జరిపారు. నిజంగానే తాళాలు మర్చిపోయిన మేనేజర్ ఇంటికి వెళ్లడం, తాళాలు లేకపోవడంతో దుండగులు దుకాణంలో ఉన్న 10 కేజీల వెండిని దోచుకొని బైక్‌లపై పరారయ్యారు. వారిలో ఒక్కరు హెల్మెట్ ధరించగా, మిగతా ఆరుగురూ మాస్క్‌లు ధరించినట్లు పోలీసులు గుర్తించారు.

# కూతురి అప్పగింతలు చేస్తూ కుప్పకూలిన తల్లి



కామేపల్లి,ఆగస్టు 18 (సందేశం టైమ్స్)): పెళ్లయి అత్తారింటికి వెళ్లిపోతున్న కూతురికి అప్పగింతలు చేస్తూ తీవ్ర భావోద్వేగానికి గురై గుండెపోటుతో ఆమె తల్లి మృతిచెందింది. ఈ విషాద ఘటన ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం అబ్బాసుపురం గ్రామంలో జరిగింది. అబ్బాసుపురం గ్రామానికి చెందిన బానోత్ మోహిలాల్, కల్యాణి(40) దంపతులకు ఇద్దరు కూతుళ్లు, ఓ కుమారుడు ఉన్నారు. వారి పెద్ద కుమార్తె సింధు వివాహం టేకులపల్లికి చెందిన బాలాజీతో ఉదయం వైభవంగా జరిగింది. వివాహం అనంతరం సాయంత్రం అప్పగింతల కార్యక్రమం జరుగుతోంది. ఈ క్రమంలో అల్లుడితో పాటు వియ్యపువారికి కూతురిని అప్పగిస్తూ.. భావోద్వేగానికి గురైన కల్యాణి గుండెపోటుతో కుప్పకూలి మృతిచెందింది. ఆమె మృతితో పెళ్లింట విషాదం అలముకుంది.

# జాతీయ రహదారులపై వాహనాల రద్దీ



బీబీనగర్/కేతేపల్లి/చౌటుప్పల్ టౌన్/చౌటుప్పల్ రూరల్,ఆగస్టు 18 (సందేశం టైమ్స్): ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని జాతీయ రహదారులపై ఆదివారం వాహనాల రద్దీ పెరిగింది. హైదరాబాద్-వరంగల్ 163వ జాతీయ రహదారి, విజయవాడ-హైదరాబాద్ 65వ నెంబరు జాతీయ రహదారి మీదుగా పెద్దసంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగించారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం, శని, ఆదివారాలు సెలవులు కావడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు తమ సొంత ప్రాంతాలకు గురు, శుక్రవారాల్లో తరలివెళ్లారు. సెలవులు ముగిసి సోమవారం విధులకు వెళ్లాల్సి ఉన్న నేపథ్యంలో తిరుగు పయనమయ్యారు. దీంతో మధ్యాహ్నం నుంచి హైదరాబాద్-వరంగల్, హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారులు వాహనాలతో కిక్కిరిశాయి. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ వద్ద గల టోల్‌ప్లాజాలోని కౌంటర్ల వద్ద సెన్సార్లు వేగంగా పని చేయకపోవడం, రెండు టోల్ కౌంటర్లు మూసి ఉండడంతో ఇక్కడ వాహనాలు బారులు తీరాయి. సాధారణ రోజుల్లో 10 నుంచి 12 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా 20 వేల వాహనాలు ప్రయాణించాయి. అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజాను దాటేందుకు ఒక్కో వాహనానికి ఏడు నిమిషాల సమయం పట్టింది. చిట్యాల మండలం పెద్దకాపర్తి సమీపంలో వంతెన నిర్మాణ పనులు జరుగుతుండడంతో ఇక్కడ వాహనాల ప్రయాణం ఆలస్యమైంది. చిట్యాల నుంచి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న చౌటుప్పల్‌కు వెళ్లేందుకు గంట సమయం పట్టిందని పలువురు ప్రయాణికులు తెలిపారు. ఇక్కడ సాధారణ రోజుల్లో 30 నుంచి 35 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా, ఆదివారం 38 వేల వాహనాలు వెళ్లాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని హైదరాబాద్-వరంగల్ 163వ జాతీయ రహదారిపైనా వాహనాల రద్దీ పెరిగి బీబీనగర్ మండలం గూడూరు టోల్‌ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి.

# పుట్టినరోజున బహుమతిగా యూరియా బస్తా



ఇనుగుర్తి/కేసముద్రం,ఆగస్టు 18 (సందేశం టైమ్స్) యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఓ వ్యక్తి తన మిత్రుని పుట్టిన రోజు సందర్భంగా యూరియా బస్తాను బహుమతిగా ఇచ్చి సంతోషాన్ని నింపాడు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం అయ్యగారిపల్లికి చెందిన బొల్లు శివకృష్ణ (చింటు) పుట్టినరోజు సందర్భంగా ఇనుగుర్తిలో ఆయన మిత్రుడు మలిశెట్టి శోభన్ కేక్ తీసుకువచ్చి కట్ చేయించాడు. అప్పటికే యూరియా బస్తాల టోకెన్ల కోసం శివకృష్ణ ప్రయత్నించగా అవి అందకపోవడంతో నిరుత్సాహంగా ఉన్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న శోభన్ ఓ యూరియా బస్తానే శివకృష్ణకు బహుమతిగా ఇచ్చి ఆశ్చర్యపరిచాడు. మరోవైపు.. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం విలేజి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే కూడలిలో రహదారిపై ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు యూరియా కోసం రాస్తారోకోకు దిగారు. అంతకుముందు కేసముద్రం, ధన్నసరి సొసైటీలకు ఒక లారీ యూరియా రావడంతో టోకెన్లను రైతువేదికలో ఇచ్చారు. దీనికోసం తెల్లవారుజాము నుంచే రైతులు భారీసంఖ్యలో రైతు వేదిక వద్దకు తరలివచ్చారు. టోకెన్లు అయిపోవడంతో మిగిలిన రైతులంతా బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆందోళనలో పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



ఖైరతాబాద్,ఆగస్టు 18 (సందేశం టైమ్స్) తెలంగాణలో మత్స్యకారుల (గంగపుత్రుల) సంక్షేమం, మత్స్య పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గంగ తెప్పోత్సవం అనంతరం ఎన్టీఆర్ మార్గ్‌లో గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ, చేపల వృత్తిదారులకు కోల్డ్ స్టోరేజీలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గంగపుత్రుల సమస్యలపై ముఖ్యమంత్రితో ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవలే మత్స్యకారుల అభివృద్ధికి రూ. 120 కోట్లు విడుదల చేశామని కూడా ఆయన గుర్తు చేశారు. మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, చేపలంటేనే తెలంగాణ గుర్తుకు వచ్చేలా మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేద్దామని సూచించారు. కుల వృత్తులన్నింటికీ పూర్వ వైభవం తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు వేస్తున్నారని ఆయన తెలిపారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ, కుల వృత్తిదారులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం సరిగా వినియోగించుకోవడం లేదని విమర్శించారు. ఈ నిధులు మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని, కేంద్రం 60 శాతం సబ్సిడీ ఇస్తున్నందున, రాష్ట్రం కూడా 40 శాతం సబ్సిడీ ఇవ్వాలని ఆయన కోరారు. గంగపుత్రులు చేపలు పట్టడంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముందు ఖైరతాబాద్ ఏడుగుళ్ల దేవాలయం నుంచి హుస్సేన్‌సాగర్‌లోని గంగమ్మ దేవాలయం వరకు భారీ శోభాయాత్ర జరిగింది.

# దంచికొడుతున్న వానలు..
# సంగారెడ్డి, మెదక్‌లో భారీ వర్షపాతం నమోదు



%మెదక్,ఆగస్టు 18 (సందేశం టైమ్స్) రాష్ట్రంలో వర్షాలు దంచికొడుతున్నాయి. సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపైకి వర్షపు నీరు వచ్చి చేరింది. పలు చోట్ల వాగులు పొంగిపొర్లుతున్నాయి. రాకపోకలు బంద్ అయ్యాయి. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం ఇస్లాంపూర్‌లో 17.9 సెం.మీ భారీ వర్షం కురిసింది. కౌడిపల్లి 17.2, పెద్ద శంకరంపేట 16.4, దామరంచ 15.8, మాసాయిపేట 14.8 సెం.మీ వర్షపాతం నమోదు అయ్యింది. సంగారెడ్డి జిల్లా కంగ్టి 17 సెం.మీ భారీ వర్షపాతం నమోదు అయ్యింది. కల్హేర్ 11.9, కడ్పాల్ 10.6, అన్నసాగర్ 10.3 సెం.మీ మేర భారీ వర్షపాతం నమోదు అయ్యింది. నిన్న (ఆదివారం) సిద్దిపేట జిల్లాలోని గౌరారంలో రికార్డ్ స్థాయిలో 23.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. అలాగే రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా భారీ స్థాయి వర్షపాతం నమోదు అయ్యాయి. సిద్దిపేటలోని ములుగులో 18.65 సెంటీమీటర్లు, మెదక్‌లోని ఇస్లాంపూర్‌లో 17.95 సెంటీమీటర్లు, కామారెడ్డిలోని పిట్లంలో 17.5 సెంటీమీటర్లు, యాదాద్రి భువనగిరిలోని అడ్డగూడూరులో 16.48 సెంటీమీరట్లు, సంగారెడ్డిలోని కంగ్టిలో 16.9 సెంటీమీటర్ల అతి భారీ వర్షపాతం నమోదు అయ్యింది. అలాగే, యాదాద్రి భువనగిరి 16.4, కామారెడ్డి 16, నిజామాబాద్ 13 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. ఇటు హైదరాబాద్‌లో నిన్న రాత్రి నుంచి ఈరోజు ఉదయం వరకు ఎడతెరపిలేకుండా వర్షం కురిసింది. అలాగే అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షం నమోదు అయ్యింది. నిన్న అత్యధికంగా హైదర్‌నగర్‌లో 4.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది.

# కోదాడ సీఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణం.. ఆరుగురి అరెస్ట్




సూర్యాపేట ఆగస్టు 18 (సందేశం టైమ్స్):కోదాడలో జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణంను సీసీఎస్ పోలీసులు చేధించారు. కోదాడ కేంద్రంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల స్కామ్‌లో ఆరుగురి ముఠాను అరెస్టు చేసినట్లు ఎస్పీ కె.నరసింహ చెప్పారు. మొత్తం 44 చెక్కులకు 38 చెక్కులను ముఠా విత్ డ్రా చేసినట్లు పేర్కొన్నారు. ఇంకో ఆరు చెక్కులను విత్ డ్రా చేసేందుకు ప్లాన్ చేస్తుండగా పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. నిందితుల నుంచి రూ.9 లక్షల 30 వేల నగదు, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని విచారిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఆరోగ్య సమస్యలతో సీఎంఆర్ఎఫ్ కోసం అప్లై చేసుకున్న బాధితుల వివరాలు మార్చేసిన ముఠా ఆ డబ్బులను వేరే ఖాతాలకు మళ్లించి నొక్కేసిందని ఎస్పీ నరసింహ వివరించారు. గత కొంతకాలంగా సదరు ముఠా పలువురి సీఎంఆర్ఎఫ్ నిధులను కాజేస్తుందని గుర్తించారు. ఈ క్రమంలో కోదాడ నియోజక వర్గానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు కలిసి ముఠాగా ఏర్పడి మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.




# క్రీడావార్తలు




# క్లిష్టంగా మారిన ఆసియా జట్టు ఎంపిక



న్యూఢిల్లీ: ఆసియా కప్‌నకు భారత జట్టు ఎంపిక సెలెక్టర్లకు కత్తిమీద సాముగా మారింది. రెగ్యులర్ టీ20 ఆటగాళ్లతో పాటు యువ స్టార్లు శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, శ్రేయాస్ అయ్యర్, మహ్మద్ సిరాజ్‌తోపాటు సీనియర్ పేసర్ బుమ్రా కూడా టోర్నీకి అందుబాటులో ఉండనున్నారు. వీళ్లంతా ఈ ఏడాది ఫిబ్రవరిలో స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో ఆడలేదు. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో వీరిలో ఎవరినీ పక్కనబెట్టే పరిస్థితి లేకపోవడంతో.. సమతూకమైన జట్టును ఎంపిక చేయడం సెలెక్టర్లకు కఠిన సవాల్‌గా మారింది. జట్టు ఎంపిక కోసం మంగళవారం సెలెక్టర్లు సమావేశమయ్యే అవకాశం ఉంది. వచ్చేనెల 9 నుంచి దుబాయ్‌లో జరిగే ఆసియా కప్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో రెండు లేదా అంతకుమించి మ్యాచుల్లో టీమిండియా ఆడాల్సి రావచ్చు. ఈ నేపథ్యంలో జట్టు ఎంపికలో ఎలాంటి తేడా వచ్చినా తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి. ఇటీవల ఇంగ్లండ్‌లో టెస్టు సిరీస్‌లో క్లిష్టమైన పిచ్‌లపై రాణించిన గిల్ హఠాత్తుగా పొట్టి ఫార్మాట్ రేసులోకి వచ్చాడు. ఆ టూర్ నుంచి రాగానే దులీప్ ట్రోఫీ ఆడడానికి సిద్ధమవడంతో తాను ఏ ఫార్మాట్‌లోనైనా ఆడడానికి సిద్ధమంటూ బోర్డుకు గిల్ సందేశం కూడా పంపాడు. వాస్తవంగా గిల్ అంతర్జాతీయ టీ20లు ఆడి ఏడాది దాటింది.

%ూదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి

పొట్టి వరల్డ్‌కప్‌లో ట్రావెల్ రిజర్వ్‌గా వ్యవహరించాడు. అయితే, సూపర్ ఫామ్‌లో ఉన్న గిల్‌ను పక్కనబెట్టే సాహసం సెలెక్టర్లు చేస్తారా? ఒకవేళ అతడిని జట్టులోకి తీసుకోవాలనుకుంటే ఏస్థానంలో ఎంపిక చేయాలనేది పెద్ద ప్రశ్నార్థకం. టీ20ల్లో అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ ఓపెనర్లుగా వ్యవహరిస్తుండగా.. తిలక్ వర్మ, సూర్యకుమార్, శివమ్ దూబే, రింకూ సింగ్, హార్దిక్ పాండ్యాతో బ్యాటింగ్ లైనప్ బలంగా ఉంది. గిల్‌ను తీసుకోవాలంటే వీరిలో ఒకరిపై వేటు వేయాలి. పేసర్ సిరాజ్ పరిస్థితి కూడా ఇలాంటిదే. ఏడాదికిపైగా టీ20లకు దూరంగా ఉన్నాడు. కానీ, ఇంగ్లండ్‌తో సిరీసలో అతడి ప్రదర్శన ఎంతో ఆకట్టుకొంది. అయితే, ఐపీఎల్‌లో పెద్దగా రాణించకపోవడం సిరాజ్‌కు కొంత మైనస్‌గా మారే అవకాశం ఉంది. పొట్టి క్రికెట్‌లో బుమ్రాను ఏమాత్రం పక్కనబెట్టలేని పరిస్థితి. జైస్వాల్, శ్రేయాస్ అయ్యర్ రేసులోనే ఉన్నా.. వారిని జట్టులోకి తీసుకోవడం అంత సులువైన విషయం కాదు.

**నేను ఆడతాను!**

స్టార్ పేసర్ బుమ్రా పనిభారంపై రకరకాల ఊహాగానాలు వినవస్తున్నాయి. అయితే, ఆసియా కప్‌నకు తాను అందుబాటులో ఉంటానని భారత క్రికెట్ బోర్డుతో పాటు అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీకి బుమ్రా సమాచారం ఇచ్చినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇటీవలే ముగిసిన ఇంగ్లండ్ టూర్‌లో బుమ్రా ఫిట్‌నెస్ సమస్యలతో ఇబ్బందులు పడ్డాడు. గతేడాది టీ20 వరల్డ్‌కప్ ఫైనల్ తర్వాత బుమ్రా మళ్లీ అంతర్జాతీయ వైట్‌బాల్ క్రికెట్ ఆడలేదు. వెన్నునొప్పితో చాంపియన్స్ ట్రోఫీకి కూడా దూరమయ్యాడు. అయితే, బుమ్రా రాకతో భారత బౌలింగ్ మరింత బలంగా మారుతుంది. కాగా, దుబాయ్ పరిస్థితులకు అలవాటు పడటానికి టోర్నీకి కొన్ని రోజుల ముందే టీమిండియాను అక్కడి పంపాలని బీసీసీఐ భావిస్తున్నట్టు తెలిసింది.

# జ్యూరిచ్ డైమండ్ లీగ్ ఫైనల్‌కు దూసుకెళ్లిన నీరజ్ చోప్రా..




జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రా  మరోసారి వార్తల్లో నిలిచాడు. ఈసారి డైమండ్ లీగ్ 2025 ఫైనల్లో జ్యూరిచ్‌కు చేరుకున్నాడు. సిలేసియాను మిస్ చేసినప్పటికీ, నీరజ్ తన 15 పాయింట్లతో ఆరుగురు అథ్లెట్లలో ఒకడిగా ఫైనల్‌కు క్వాలిఫై అయ్యాడు. ప్రస్తుతం నీరజ్ డైమండ్ లీగ్ స్టాండింగ్స్‌లో మూడో స్థానంలో ఉన్నాడు. అతని ముందు కేషోర్న్ వాల్‌కాట్ (17 పాయింట్లు), జూలియన్ వెబర్ (15 పాయింట్లు) ఉన్నారు. నీరజ్ ఈ సీజన్‌లో రెండింటిలో పాల్గొన్నాడు.మే నెలలో దోహా డైమండ్ లీగ్‌లో నీరజ్ 90.23 మీటర్ల త్రోతో అద్భుతంగా రాణించాడు. కానీ రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఆ తర్వాత జూన్‌లో పారిస్ డైమండ్ లీగ్‌లో 88.16 మీటర్ల త్రోతో టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ రెండు ఈవెంట్‌లలోనూ నీరజ్ తన సత్తా చాటాడు. జూలై 5న బెంగళూరులో జరిగిన ఈవెంట్‌లో నీరజ్ 86.18 మీటర్ల త్రోతో మొదటి స్థానం సాధించాడు.


కెన్యా మాజీ వరల్డ్ ఛాంపియన్ జూలియస్ యెగో 84.51 మీటర్లతో రెండో స్థానంలో, శ్రీలంక రుమేష్ పతిరాగే 84.34 మీటర్లతో మూడో స్థానంలో నిలిచారు. ఈ ఈవెంట్‌లో జర్మనీ థామస్ రోహ్లర్, అమెరికా కర్టిస్ థాంప్సన్, బ్రెజిల్ లూయిజ్ మౌరిసియో డా సిల్వా, పోలాండ్ సైప్రియన్ మర్జిగ్లోడ్ వంటి వరల్డ్-క్లాస్ అథ్లెట్లు పాల్గొన్నారు. బెంగళూరులో చల్లని వాతావరణంలో అథ్లెట్లు తమ త్రోల తర్వాత జాకెట్లు వేసుకుని కనిపించారు. ఇలాంటి సవాళ్ల మధ్య కూడా నీరజ్ తన బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చాడు. ఇది తన డెడికేషన్‌ను, ఫోకస్‌ను చూపించిందని చెప్పవచ్చు.నీరజ్ 2022లో డైమండ్ లీగ్ టైటిల్ గెలిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జ్యూరిచ్‌లో జరిగే విన్నర్-టేక్స్-ఆల్ ఫైనల్‌లో అతను మళ్లీ సాధించాలని చూస్తున్నాడు. ఆగస్టు 22న బ్రసెల్స్ లెగ్‌లో నీరజ్ పాల్గొంటాడో లేదో ఇంకా క్లారిటీ లేదు. కానీ అతని ఫోకస్ జ్యూరిచ్ ఫైనల్‌పైనే ఉంది. ఈ నేపథ్యంలో అతను ఫైనల్‌లో ఎలా రాణిస్తాడో చూడాలి మరి.

# మ్యాక్స్‌వెల్ మెరుపుల్



కెయిన్స్: నరాలు తెగే ఉత్కంఠ మధ్య మ్యాక్స్‌వెల్ (36 బంతుల్లో 62 నాటౌట్) అర్ధ శతకంతో మెరవడంతో.. దక్షిణాఫ్రికాతో మూడో టీ20లో ఆస్ట్రేలియా 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మూడు టీ20ల సిరీసను 2-1తో సొంతం చేసుకొంది. చివరి రెండు బంతుల్లో ఆసీస్ గెలుపునకు 4 పరుగులు కావాల్సి ఉండగా.. ఎన్‌గిడి బౌలింగ్‌లో మ్యాక్సీ రివర్స్ స్వీప్ బౌండ్రీతో జట్టుకు థ్రిల్లింగ్ విక్టరీని అందించాడు. శనివారం జరిగిన సిరీస్ నిర్ణాయక మ్యాచ్‌లో తొలుత దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 172/7 స్కోరు చేసింది. డివాల్డ్ బ్రెవిస్ (53), డుస్సెన్ (38 నాటౌట్) రాణించారు. నాథన్ ఎల్లీస్ 3 వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో ఆసీస్ 19.5 ఓవర్లలో 8 వికెట్లకు 173 పరుగులు చేసి గెలిచింది. కెప్టెన్ మార్ష్ (54) హాఫ్ సెంచరీ సాధించాడు. కార్బిన్ బాష్‌కు 3 వికెట్లు దక్కాయి. ఆసీసకు ఇది వరుసగా ఏడో ద్వైపాక్షిక టీ20 సిరీస్ విజయం కావడం విశేషం.

# తాన్యాకు సైపన్ టైటిల్




న్యూఢిల్లీ: భారత యువ షట్లర్ తాన్యా హేమంత్ అంతర్జాతీయ వేదికపై మెరిసింది. యూఎసఏలోని నార్తర్న్ మరియానా ఐలాండ్స్‌లో జరిగిన సైపన్ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నీలో తాన్య మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది. ఫైనల్లో తాన్య 15-10, 15-8తో కనాయి సకాయి (జపాన్)ను ఓడించి ట్రోఫీ అందకుంది. 21 ఏళ్ల తాన్యకు ఇది కెరీర్‌లో నాలుగో ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్.

# ఒకరికి గాయమైతే మరొకరు ఆడొచ్చు




న్యూఢిల్లీ: ఈ దేశవాళీ సీజన్ (2025-26) 'ప్లేయింగ్ కండీషన్స్'కు సంబంధించి బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌లో కీపర్ రిషభ్ పంత్ తీవ్రంగా గాయపడిన నేపథ్యంలో ఎదురైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని..తీవ్రంగా గాయపడిన ఆటగాడి స్థానంలో మరో క్రికెటర్‌ను అనుమతించే విషయంలో నూతన నిబంధనను వెలువరించింది. 'ఏదైనా మ్యాచ్‌లో ఆటగాడు తీవ్రంగా గాయపడితే అతడికి బదులు మరో ఆటగాడిని అనుమతిస్తాం' అని బీసీసీఐ శనివారం ప్రకటించింది. ఈమేరకు 'ఆట నిబంధనల'లో మార్పు చేసినట్టు తెలిపింది. రంజీట్రోఫీ, దులీప్ ట్రోఫీ, సీకే నాయుడు అండర్-19 ట్రోఫీ టోర్నమెంట్లకు కొత్త నిబంధన వర్తిస్తుంది. అయితే ఆ క్రికెటర్ సదరు మ్యాచ్‌కు మైదానంలో ఉన్న సమయంలో గాయపడినప్పుడే సబ్‌స్టిట్యూట్ ఆటగాడిని అనుమతిస్తారు. ఫ్రాక్చర్ లేదా శరీరంపై లోతైన గాయం అయినప్పుడే ఈ నిబంధన అమలవుతుంది. భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య ఇటీవల ముగిసిన అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ సిరీస్ నాలుగు, ఐదు టెస్ట్‌ల సమయంలో కీలక ఆటగాళ్ల గాయంతో రెండు జట్లు సమస్యలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. నాలుగో టెస్ట్‌లో భారత్ కీపర్ పంత్ పాదానికి, ఐదో టెస్ట్‌లో ఇంగ్లండ్ పేసర్ క్రిస్ వోక్స్ భుజానికి ఫ్రాక్చర్ అయ్యింది. వీరిద్దరి గాయం రెండు జట్లపై పెద్ద ప్రభావం చూపింది. కాగా..కంకషన్ సమయంలో సబ్‌స్టిట్యూట్ ఆటగాడిని అనుమతించే విధానం క్రికెట్‌లో ఎప్పటినుంచో ఉంది. కానీ ఇలా తీవ్రంగా గాయపడిన సందర్భంలో సబ్‌స్టిట్యూట్‌ను అనుమతించే నిబంధన మాత్రం అంతర్జాతీయ క్రికెట్‌లో లేదు.ఇటీవల ఇంగ్లండ్, భారత్ టెస్ట్ సిరీస్‌లో పంత్, వోక్స్ ఉదంతాల దరిమిలా..తీవ్రంగా గాయపడిన ఆటగాడికి బదులు మరో క్రికెటర్‌ను అనుమతించాలనే చర్చ కూడా జరిగింది. ఆ చర్చను టీమిండియా కోచ్ గంభీర్ స్వాగతించాడు. 'ఒక ఆటగాడు తీవ్రంగా గాయపడ్డాడని అంపైర్లు, రెఫరీ భావించినప్పుడు అతడి స్థానంలో మరొకరిని అనుమతించాలి. లేదంటే సదరు జట్టును శిక్షించినట్టే. '

# ఫైనల్లో అనహత్



న్యూఢిల్లీ: భారత టీనేజ్ స్క్వాష్ సంచలనం అనహత్ సింగ్ మరో అంతర్జాతీయ టైటిల్ అందుకునేందుకు అడుగు దూరంలో నిలిచింది. 17 ఏళ్ల అనహత్.. ఆస్ట్రేలియాలోని బేగాలో జరుగుతున్న ఎన్‌ఎసడబ్ల్యూ స్క్వాష్ ఓపెన్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లింది. సెమీఫైనల్లో అనహత్ 3-2తో నూర్ కఫాగీ (ఈజిప్టు)పై గెలిచింది. టైటిల్ కోసం ఈజిప్టుకు చెందిన హబిబా హనితో అనహత్ తలపడనుంది. మరో సెమీసలో హబిబా 3-1తో భారత క్రీడాకారిణి ఆకాంక్ష సాలుంఖేను ఓడించింది.

# బిజినెస్



## స్టాక్ మార్కెట్‌లో గర్జన..1095 పాయింట్లు ఎగబాకిన సెన్సెక్స్, కారణాలివే..




ఈరోజు (ఆగస్టు 18న) భారత స్టాక్ మార్కెట్ ఉత్సాహంగా దూసుకెళు‌ుంది. సెన్సెక్స్, నిఫ్టీ రెండూ భారీ లాభాలతో కొనసాగుతున్నాయి. రష్యా నుంచి ఆయిల్ సరఫరా ఆందోళనలు తగ్గడం, అలాగే న్యూ ఢిల్లీలో ప్రతిపాదిత జీఎస్టీ సంస్కరణలపై ఆశావాదం ఈ ర్యాలీకి ఊపునిచ్చాయి. దీంతో ఈ ఉదయం మార్కెట్ ఓపెన్ అయిన కాసేపటికే సెన్సెక్స్ 304 పాయింట్లు (0.38%) ఎగసి 80,565 వద్ద, నిఫ్టీ 50 రాకెట్‌లా 132 పాయింట్లు (0.54%) పెరిగి 24,619 ఇంకా పాజిటివ్ దిశగా కొనసాగుతున్నాయి.%ఈ క్రమంలోనే ఉదయం 9.38 గంటల నాటికి సెన్సెక్స్ 1095 పాయింట్లు లాభపడగా, నిఫ్టీ 355, బ్యాంక్ నిఫ్టీ 711, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఇండెక్స్ 630 పాయింట్లు లాభపడ్డాయి. దీంతో మదుపర్లు కొన్ని నిమిషాల వ్యవధిలోనే లక్షల కోట్ల రూపాయలను దక్కించుకున్నారు. సెక్టోరియల్ ఇండెక్స్‌ల విషయానికొస్తే, ఫార్మా, హెల్త్‌కేర్ సెక్టార్లు మినహా మిగతా అన్ని గ్రీన్ జోన్‌లో ట్రేడ్ అవుతున్నాయి. ఆటో స్టాక్స్ 1.1% లాభంతో దూసుకెళ్లగా, ఫైనాన్షియల్ స్టాక్స్ 0.4% పెరిగాయి. బ్రాడర్ మార్కెట్‌లో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 1.02%, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.85% లాభపడ్డాయి. ఈ లాభాలు చూస్తే చిన్న, మధ్య తరగతి కంపెనీలు కూడా మంచి జోష్‌లో ఉన్నాయని అర్థమవుతోంది. సెన్సెక్స్‌లో లార్సెన్ అండ్ టుబ్రో, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, సన్ ఫార్మా మినహా దాదాపు అన్ని స్టాక్స్ గ్రీన్‌లోనే ట్రేడ్ అవుతున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థ విషయంలో ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ భారత్‌కు లాంగ్ టర్మ్ సావరిన్ క్రెడిట్ రేటింగ్‌ను నుంచి %దీదీదీ%కి, షార్ట్-టర్మ్ రేటింగ్‌ను నుంచి కి అప్‌గ్రేడ్ చేసింది. దీనిపై ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పందిస్తూ ఈ అప్‌గ్రేడ్ భారత ప్రభుత్వం సమర్థవంతమైన ఆర్థిక విధానాలను ప్రతిబింబిస్తుందని పేర్కొంది. ఆర్థిక నిపుణులు కూడా ఈ రేటింగ్ అప్‌గ్రేడ్‌ను స్వాగతిస్తూ, దీని వెనుక జాగ్రత్తగా రూపొందించిన ఆర్థిక విధానాల ప్రభావం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ రోజు మార్కెట్ ట్రెండ్ చూస్తే ఇన్వెస్టర్లకు ఆశావాదం కనిపిస్తోంది. రష్యా-యూఎస్ చర్చలు, జీఎస్టీ సంస్కరణలపై సానుకూల వార్తలు మార్కెట్‌ను బూస్ట్ చేశాయి. కానీ ఫార్మా, హెల్త్‌కేర్ సెక్టార్లు కాస్త వెనుకబడినందున, ఈ సెక్టార్లలో ఇన్వెస్ట్ చేసే వారు కొంచెం జాగ్రత్తగా ఉండాలి.

## రెండో రోజు తగ్గిన బంగారం, వెండి ధరలు.. ఎంతకు చేరాయంటే




దేశంలో గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. అయినప్పటికీ 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర లక్ష రూపాయలకుపైగా ఉంది. ఈ క్రమంలో ఆగస్ట్ 18, 2025న ఉదయం 6.30 గంటల నాటికి గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 1,01,170కి చేరగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 92,740 స్థాయిలో ఉంది.%నిన్నటి ధరలతో పోలిస్తే బంగారం ధరలు స్వల్పంగా రూ. 10 తగ్గాయి. అదే సమయంలో వెండి ధర కిలోకు రూ.100 తగ్గి, రూ. 1,16,100 వద్ద ఉంది. అయితే, ఇతర ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయనేది ఇక్కడ తెలుసుకుందాం. మరోవైపు హైదరాబాద్, విజయవాడ, చెన్నైలలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,01,170గా ఉండగా, 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 92,740గా ఉంది. వెండి ధర కిలోగ్రాముకు రూ. 1,26,100గా నమోదైంది. ఇది ఢిల్లీలో (రూ. 1,16,100) కంటే అధికం. ముంబై, బెంగళూరు, కోల్‌కతా, పాట్నాలలో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,01,170, 22 క్యారెట్ల బంగారం రూ. 92,940గా ఉంది. వెండి ధర రూ. 1,16,900 వద్ద ఉంది. ఈ ధరల వ్యత్యాసాలకు స్థానిక పన్నులు, రవాణా ఖర్చులు, డిమాండ్ వంటి అంశాలు కారణమని నిపుణులు చెబుతున్నారు.

## ఫాక్స్‌కాన్ బెంగళూరు ప్లాంట్‌లో ఐఫోన్ 17 ఉత్పత్తి షురూ





న్యూఢిల్లీ: తైవాన్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఫాక్స్‌కాన్.. యాపిల్ ఐఫోన్స్ అసెంబ్లింగ్ కోసం భారత్‌లో అతిపెద్ద యూనిట్‌ను ప్రారంభించింది. బెంగళూరు సమీపంలోని దేవనహళ్లిలో ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌లో త్వరలో మార్కెట్లోకి విడుదల చేయనున్న ఐఫోన్ 17 అసెంబ్లింగ్ ప్రారంభించినట్లు సమాచారం. అయితే యాపిల్ కంపెనీ, ఫాక్స్‌కాన్ గానీ దీనిపై అధికారికంగా నోరు మెదపడం లేదు. ఈ ప్లాంట్ ఏర్పాటు కోసం ఫాక్స్‌కాన్ 280 కోట్ల డాలర్లు (సుమారు రూ.25,000 కోట్లు) ఖర్చు చేసింది. ఐఫోన్స్ అసెంబ్లింగ్ కోసం చైనా వెలుపల ఫాక్స్‌కాన్ ఏర్పాటు చేసిన అతిపెద్ద ప్లాంటు ఇదేనని భావిస్తున్నారు. చెన్నై సమీపంలోని శ్రీపెరంబుదూర్ వద్ద ఏర్పాటు చేసిన యూనిట్‌లోనూ ఫాక్స్‌కాన్ ఐఫోన్ 17ను అసెంబ్లింగ్ చేస్తోంది. ఐఫోన్ 17ను యాపిల్ సెప్టెంబరులో మార్కెట్లోకి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది.కాగా చైనా.. ఈ ప్లాంట్ నుంచి కూడా తన సాంకేతిక నిపుణులను వెనక్కి తీసుకుంది. దాంతో కొన్ని సమస్యలు ఎదురైనప్పటికీ ఫాక్స్‌కాన్.. తైవాన్, ఇతర దేశాల నుంచి నిపుణులను రప్పించి భారత్‌లో ఐఫోన్స్ ఉత్పత్తిని పెంచుతోంది. ఫాక్స్‌కాన్ గత ఆర్థిక సంవత్సరం మన దేశంలో యాపిల్‌కి చెందిన దాదాపు 4 కోట్ల ఐఫోన్లు తయారు చేసింది. వీటి విలువ 2,200 కోట్ల డాలర్ల (సుమారు రూ.1.92 లక్షల కోట్లు) వరకు ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కనీసం 6 కోట్ల ఐఫోన్లను భారత్‌లో అసెంబ్లింగ్ చేయించాలని యాపిల్ లక్ష్యంగా పెట్టుకుంది.

## మోదీ మ్యాజిక్‌తో రేపు మార్కెట్స్ దూసుకుపోవడం పక్కా.. ఎనలిస్టుల అంచనా



ర్నెట్ డెస్క్: జీఎస్టీలో కీలక సంస్కరణలు తీసుకొస్తామంటూ స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రధాని మోదీ చేసిన ప్రకటనతో రేపు స్టాక్ మార్కెట్ దూసుకుపోవడం పక్కా అని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. జీఎస్టీ సంస్కరణలతో నిత్యావసర ధరలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. పన్నులు ఎగ్గొట్టే ఘటనలూ తగ్గుముఖం పడతాయి. జీఎస్టీని మరింత మెరుగ్గా అమలు చేయడం సాధ్యమవుతుంది. ఇవన్నీ కలగలిసి స్టాక్ మార్కెట్‌కు ఊపునిస్తాయి.%ప్రధాని మోదీ ప్రకటనతో మార్కెట్‌లు దూసుకుపోతాయని పలువురు అంచనా వేస్తున్నారు. జీఎస్టీ రేట్ల కోత ఈక్విటీలకు ఊతమిస్తుందని అంటున్నారు. ట్రంప్-పుతిన్ చర్చల ఫలితం కూడా రేపు మార్కెట్‌లపై ప్రభావం చూపనుంది. ఈ మీటింగ్‌లో ఎలాంటి ఒప్పందాలు కుదరకపోయినా.. మంచి పురోగతి సాధించామని ట్రంప్ ప్రకటించారు. ఇది మదుపర్లలో ఉత్సాహం నింపే అవకాశం ఉంది. రష్యా-అమెరికా మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతున్న సంకేతాల నడుమ భారత్‌పై కొత్త ఆంక్షల ముప్పు కూడా తక్కువేనని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇవన్నీ రిటెయిల్ ఇన్వెస్టర్‌లకు నూతనోత్సాహాన్ని ఇచ్చే అవకాశం ఉంది. త్వరలో జరగనున్న అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ సమావేశంపై కూడా మార్కెట్ వర్గాలు దృష్టి పెట్టాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ పనితీరు, ప్రపంచ మార్కెట్ పరిస్థితులు వంటివన్నీ భారతీయ స్టాక్ మార్కెట్‌పై ప్రభావం చూపనున్నాయి.

## భారత్‌లో శాంసంగ్ ల్యాప్‌ట్యాప్ తయారీ మొదలు.. ధరలు తగ్గే ఛాన్స్ ఉందా?




దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం శాంసంగ్ ఇప్పుడు భారతదేశంలో ల్యాప్‌టాప్‌ల తయారీ ప్రారంభించింది. ఈ చర్యతో భారత్‌లో శాంసంగ్ తయారీ విభాగంలో మరో కీలక మైలురాయిని చేరుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో ఉన్న ఫ్యాక్టరీలో ఈ కొత్త ఉత్పత్తి ప్రారంభమైనట్టు సమాచారం. ఇప్పటికే ఈ ప్లాంట్‌లో స్మార్ట్‌ఫోన్లు, ఫీచర్ ఫోన్లు, వేర్‌బుల్స్, టాబ్లెట్లు లాంటి పరికరాలను శాంసంగ్ తయారు చేస్తోంది. ఇప్పుడు ల్యాప్‌టాప్‌లు కూడా ఆ జాబితాలో చేరడం విశేషం.ఈ నిర్ణయం వెనుక శాంసంగ్‌కు రెండు ప్రధాన లక్ష్యాలున్నాయని సమాచారం. ఒకటి భారతీయ వినియోగదారుల అవసరాలను తీర్చడం, మరొకటి గ్లోబల్ ఎగుమతులకు భారత్‌ను తయారీ కేంద్రంగా అభివృద్ధి చేయడం. కంపెనీ తన తయారీ పోర్ట్‌ఫోలియోను విస్తరించేందుకు ఈ ముందడుగు వేసింది. ఇటీవల కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, శాంసంగ్ సౌత్‌వెస్ట్ ఆసియా ప్రెసిడెంట్ జెబీ పార్క్, వైస్ ప్రెసిడెంట్ ఎస్‌పీ చున్ లతో సమావేశమయ్యారు.

## ట్రైన్ టికెట్ క్యాన్సిల్ చేస్తే ఎంత డబ్బు వాపస్ వస్తుందో తెలుసా?




పండుగలు, వివాహాల సీజన్ వచ్చిందంటే చాలు. రైళ్లన్నీ ప్రయాణికులతో కిటకిటలాడిపోతుంటాయి. రైళ్ల టికెట్లకు డిమాండ్ విపరీతంగా పెరిగిపోతుంది. అందుకే చాలామంది ముందుగానే ప్రయాణానికి టికెట్ బుక్ చేసుకుంటారు. అయితే అనుకోని పరిస్థితుల్లో ప్రయాణాన్ని రద్దు చేసుకోవాల్సిన అవసరం తలెత్తుతుంది. అలాంటి సందర్భాల్లో టికెట్ క్యాన్సిలేషన్ ఛార్జీలు ఎంత ఉంటాయో ముందే తెలుసుకోవడం అవసరం. ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ) నిబంధనల ప్రకారం,

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006